నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 12, ఫిబ్రవరి 2024 16 పేజీలు




## శ్రీ అభయాంజనేయ స్వామి అందరి కష్టాలను తీర్చాలి : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



16లో...




# రుణమాఫీ జరిగేనా..?


- బడ్జెట్‌లో వ్యవసాయం, సంక్షేమ రంగాలు పెద్దపీట
- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యత

వివరాలు 2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన ఓటు ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి విద్యుత్, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించింది. ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో కార్యారూపం దాల్చింది. ఈ మేరకు ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల అమలుకు రూ.53,196 కోట్లు కేటాయించడంతో అన్ని వర్గాల ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కేటాయింపులు గత బడ్జెట్‌లో లేనివి ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఇతర ప్రాధాన్య రంగాలకు కూడా పెద్ద పీట వేసిందనడంలో అతిశయోక్తి లేదు. ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఒక్కొక్క నియోజకవర్గానికి రూ.3,500ల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేసి అర్హులందరికి అందజేస్తామని ప్రకటించింది.

## ప్రభుత్వం మహిళా కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థిక కార్యక్రమాలు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ప్రభాతవార్త నల్లగొండ : మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థిక కార్యక్రమాలు ఉండేందుకు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు.

16లో...

# నెరవేరిన ఆటో డ్రైవర్‌ల చిరకాలవాంఛ

### యాదగిరిపైకి ఆటోలను అనుమతించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి కొండపైకి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జెండా ఊపి ఆటోలను అనుమతించారు. నియమించిన ఖండిషన్స్‌తో ఆటోలను సజావుగా నడుపుకోవాలని ఆటో కార్మికులకు సూచన చేశారు. ఆటోలను కొండపైకి అనుమతించే కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డీసీసీ దేవస్థాన అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ఆటోలో జిల్లా అధికారులకు ఎక్కించుకొని ఆటో నడిపారు. గత రెండు సంవత్సరాల తర్వాత ఆటోల అనుమతితో ఆటో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

2వ పేజీలో...

# ప్రత్యేక అధికారుల చేతులోకి వెళ్లిన ప్రజా పాలన



### వివాదాస్పదంగా మారిన ప్రోటోకాల్ వ్యవహారాలు చేతులు దులుపుకుంటున్న అధికార గణం

గుండాల ప్రభాతవార్త: ప్రజాపాలన ప్రత్యేక అధికారుల చేతిలోకి ఫిబ్రవరి 2వ తేదీ నుండి వెళ్ళింది. ఫలితంగా గ్రామాల అభివృద్ధికి మంజూరయ్య వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల ప్రారంభోత్సవ ప్రోటోకాల్ వ్యవహారములు వివాదాస్పదంగా మారుతున్నాయి. ప్రోటోకాల్ వ్యవహారంపై స్పష్టతనివ్వాల్సిన జిల్లా ఉన్నతాధికారుల సైతం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో శాంతి భద్రతలకు విఘాధ కలిగే పరిస్థితులు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ నిధులతో మంజూరు అభివృద్ధి పనుల్లో ప్రోటోకాల్ వ్యవహారం ఎలా ఉంటుందో, మండల పరిషత్ నిధులతో మంజూరయ్య అభివృద్ధి ఎలా ఉంటుందో, జిల్లా పరిషత్ నిధులతో చేపట్టే పనులకు వేరువేరూ ప్రోటోకాల్ వ్యవహారాలు ఉంటుండడంతో గ్రామాల్లో ప్రత్యేక అదికారులుగా సర్పంచ్ స్థానాల్లో కొనసాగుతున్న అధికారులకు స్పష్టమైన అవగాహన లేకపోవడంతో గ్రామాల్లో గందరగోళ పరిస్థితులకు దారితీస్తున్నాయి.

2వ పేజీలో...

# పెద్దపల్లి పార్లమెంట్‌లో మారనున్న రాజకీయ ముఖచిత్రం

మొదటి పేజి తురువాయి..

**కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు ప్రముఖుల పోటీ...** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు ప్రముఖ నాయకులు పోటీ పడుతున్నారు. ఇందులో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి మనువడు, మాజీ ఎంపీ, ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ ఈ సారి ఎన్నికలలో పార్లమెంట్ సభ్యులుగా తన తాత సీటు అయిన పెద్దపల్లి నుంచి వారసునిగా పోటీ చేస్తానని అత్యంత ఉత్సాహంలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వంశీ కృష్ణ తండ్రి డాక్టర్ వివేక్, తాత జి.వెంకటస్వామి ఈ పెద్దపల్లి నుంచి గెలుపొందిన దరిమిలా తన రాజకీయ జీవితం కూడా పెద్దపల్లి నుంచి అరంగేట్రం కావాలని కూడా వంశీ కృష్ణ భావిస్తున్నారు. అలాగే ఇటీవల భాజాపా నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వివేక్ వెంకటస్వామి సైతం తాను కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో టికెట్ కుమారుడు వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించారని కూడా ప్రచారం జరుగుతుంది. ఇక మరో ఆశావాహురాలైన మాజీ ఎంపీ డాక్టర్ చెలిమల సుగుణ కుమారి కూడా టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తాను పెద్దపల్లి ఎంపీగా ఎన్నికయ్యారు. ఒక ఏడాది కాలం తర్వాత మధ్యంతర ఎన్నికలు జరిగాయి. అయిన ఆమె రెండవ సారి విజయం సాధించారు. మరో కీలకమైన విషయం ఏమిటంటే తన భర్త రాజేంద్ర ప్రసాద్ కూడా మంథని స్వస్థలం కావడం గాకుండా రాష్ట్ర మంత్రి కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో మంచి స్నేహితుడు కావడమే కాక వీరిద్దరి మధ్య బంధుత్వం కూడా ఉండటంతో సుగుణ కుమారి ఈ సారి పార్లమెంట్ టికెట్ తనదే అనే ధీమాలో ఉన్నారు. మూడవ ఆశావాహులు ప్రస్తుత ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా తానే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న తాను కూడా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పార్టీలో చేరారని ఆయనకు టికెట్ ఇస్తారన్న నమ్మకంతోనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారని ప్రచారం జరుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో మరో యువ నాయకుడు ప్రముఖ రియాల్టర్, సినీ నిర్మాత, మైత్రి రిసార్ట్స్ అధినేత ఆసంపల్లి శ్రీనివాస్ కూడా పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆసంపల్లి శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా సమీపంలోని తేలుకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈయన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రధాన అనుచర వర్గంలో కూడా ఒక ప్రముఖులు. ఈయన ఎస్సీ కులంలో ఉప కులం కూడా టికెట్ కేటాయింపులో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ ?


ఇక రెండు నెలల క్రితం వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ శాసన సభ సభ్యులుగా కొనసాగడమే కాకుండా ఆయన ఉద్యమ కాలంలో కూడా ప్రముఖ పాత్ర పోషించారు. తొలుత రామగుండం, మేడారం నియోజక వర్గం నుంచి 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత ధర్మపురి నుంచి నాలుగు పర్యాయాలు వరుసగా గెలుపొందిన ఘనత మాత్రమే కాకుండా అవివాదస్పదమైన నాయకులుగా పేరు గాంచారు. వీటన్నింటికి మిన్నగా పార్టీ నాయకత్వానికి విధేయత, నమ్మకంతో పార్టీలో చిన్న పెద్ద అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా కొప్పుల ఈశ్వర్ మంచి పేరుతో ఉన్నారు. ధర్మపురి నుంచి నాలుగు సార్లు పోటీ చేసి ఓటమి పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకునిపై మొన్నటి ఎన్నికలలో ఓటమి పాలయ్యారు. అయితే స్వతహాగా ఈశ్వర్ సింగరేణి కార్మిక కుటుంబం నుంచి రావడమే కాక ఆయన కూడా సింగరేణి కార్మికుడు కావడం సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో కూడా కార్మిక వర్గం ఆదరిస్తారనే అంచనాలు కూడా కొప్పుల ఈశ్వర్ అభ్యర్థిత్వంపై ఊహాగానాలు ఉన్నాయి. కార్మిక నాయకుడిగా కూడా ఆయనకు అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నాయి. ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం కూడా ఈశ్వర్ లాంటి సీనియర్ నాయకత్వాన్ని ఎంపిక చేస్తారని ఈ ప్రాంతంలో చర్చ జరుగుతుంది. ఇక బాల్క సుమన్‌పేరు కూడా మొన్నటి వరకు పరిగణలోకి వచ్చిన ఈ మధ జరిగిన వివాదాలు ఆయనకు పూర్తి మైనస్ అయిందని చెప్పవచ్చు. మాజీ మంత్రిగా గోదావరిఖని ప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఈశ్వర్ అని రకాల అర్హతలు ఉన్నట్లు పార్టీ వర్గీయులు భావిస్తున్నారు.

### బిజెపిలో ఇద్దరి మధ్యనే పోటీ కీలకం

### - మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య వర్సెస్ సోగాల కుమార్

భారతీయ జనతా పార్టీలో టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు దాదాపుగా పది మంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ఇందులో మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ఎస్ బాల్యం నుంచి స్వయం సేవక్, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీలో జిల్లా స్థాయి నుంచి అనేక పదవీ బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ఆశావాహులలో తన అభ్యర్థిత్వంనే పార్టీ ఖరారు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. సంఘ్ పరివార్‌లో తాను ఉన్నానని, ఆర్ఎస్ఎస్‌లో శిక్షణ పొందిన అనుభవం గల కార్యకర్తగా తనకకే మార్కులు పడతాయని, ఇప్పటి వరకు తాను బిజెపి అభ్యర్థిగా ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేశానని తెలిపారు. 1994లో మేడారం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేసి ఆ రోజులలో 13వేల ఓట్లు పొంది డిపాజిట్ సాధించిన వ్యక్తిగా తానే ఉన్నానని, అలాగే 1998వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా, బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి 1,58,979తో 19.5శాతం ఓట్లు సాధించాలనని, అసెంబ్లీకి పోటీ చేసిన పార్లమెంట్‌కు పోటీ చేసిన బిజెపి కనీసం ఓట్లు పొందిన ఘనత కూడా నాదేనని కాసిపేట లింగయ్య వాధిస్తున్నారు. అలాగే పార్టీ అధిష్టానం పెద్దలకు దేశ ప్రధాన మంత్రి నేంద్ర మోడీ, అమిత్ షా లాంటి హైకమాండ్ నాయకుల అందరికీ పంపానని, త్వరలో ఢిల్లీ వెళ్లి వ్యక్తిగతంగా కూడా అందరినీ కలిసి స్వయంగా తన వివరాలు వివరించి, అన్ని విధాల పరిచయాలు సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. ఇక గత పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి నుంచి పోటీ చేసిన సోగాల కుమార్ ఈసారి కూడా గట్టి ప్రయత్నంతో ఉన్నారు. ఆయన ప్రస్తుతం బిజెపి జాతీయ దళిత మోర్చ విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ధర్మపురి నుంచి కూడా రెండు సార్లు ఎమ్మెల్యేగాపోటీ చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎస్.కుమార్ 92,606తో 9.55శాతం ఓట్లు సాధించారు. ఈసారి కూడా పార్టీ టికెట్ తనకే అని ధీమాలో ఉన్నారు.

# బిజెపి పోరాట ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్‌కి అధికారం





మొదటి పేజి తురువాయి..

ప్రజాహిత యాత్ర కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం లింగంపేట, మల్యాల, చందుర్తి, రామన్నపేట, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్నో సంవత్సరాల కల రామమందిరం నిర్మాణం పూర్తయిందని అన్నారు. దేశంలో బిజెపి పార్టీకి 400 ఎంపీ స్థానాలు వస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వృథా అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అటు, ఇటు కానీ పార్టీ అని అన్నారు. ఇండియా కూటమిని విశ్వసించకనే నితీష్ కుమార్, మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారని అన్నారు. రాజీవ్ గాంధీ మరణానంతరం రాహుల్ వెస్లీ పేరును రాహుల్ గాంధీగా మార్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అవగాహన లేని బడ్జెట్‌గా అభివర్ణించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. శస్త్ర చికిత్సకు ముందు కెసిఆర్‌కు ప్రజల్లో సానుభూతి ఉండేదని, ప్రస్తుతం ఇప్పుడు ఆ సానుభూతి పూర్తిగా పోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రం ప్రచారం చేసుకుందని అన్నారు. వేములవాడ నియోజక వర్గానికి ఇప్పటి వరకు కేంద్రం 600 కోట్లను మంజూరు చేసిందని అన్నారు. తాను కరీంనగర్ ఎంపీగా 12వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటే కెసిఆరే అడ్డుకున్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల రక్తాన్ని కూడా పీల్చుకున్నారని అన్నారు. ఉద్యోగుల కోసం 317 జీవో రద్దు కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఎప్పుడూ కూడా విలాసాలకు పోకుండా ప్రజల కోసమే పోరాటం చేశానని గుర్తు చేశారు. 150 రోజుల పాటు 1600 కిలోమీటర్ల పాదయాత్ర చేసి, ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగిందని అన్నారు. నర్సింగాపూర్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. లింగంపేట గ్రామంలో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గన్‌పాల్ సూర్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ నియోజక వర్గ నాయకులు చెన్నమనేని వికాస రావు, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, నాయకులు చిర్రం తిరుపతి, రాకేష్, ఎర్ర మహేష్, రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, అంబాల శ్రీకాంత్‌తోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఈవీఎంల ఎఫ్ఎల్‌సి పారదర్శకంగా నిర్వహణ

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో పారదర్శకంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాణ ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం తెలంగాణ గీత కార్మికుల సంఘం

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సంఘం తెలంగాణ గీత కార్మికుల సంఘం అని వృత్తి సంఘాల జిల్లా నిర్మాణ బాధ్యులు పంజాల రమేష్, బైరి తిరుపతి గౌడ్ వరంగల్ జిల్లా కార్యదర్శి అన్నారు. ఆదివారం నర్సంపేట ద్వారకపేట రోడ్డు గీత కార్మికుల మండపం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ప్రథమంగా పార్లమెంట్లో ఎంపీ ధర్మ భిక్షం గౌడ్ మాట్లాడి గీత కార్మిక సంఘం అలాంటి మహానుభావుల పోరాట స్ఫూర్తితో రానున్న రోజుల్లో గీత కార్మికులకు 5వేల పెన్షన్ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడిన కార్మికునికి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని సంక్షేమ పథకాలు గీత కార్మికులకు అందేవిధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దమనుషులు పాలకుర్తి కృష్ణ గౌడ్, గాదగోని శంకర్ గౌడ్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, వృత్తి సంఘాల నాయకులు గోవర్ధన్, మియాపురం పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కళ్యాణమండపంలో అగ్నిగుండ ప్రవేశం

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

మాఘ శుద్ధ విదియ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారుతో 102 గోత్రవైశ్యులు అగ్ని గుండ ప్రవేశం చేసుకొని ఆత్మ సమర్పణ చేసినారు. కావున ప్రతి మాఘ శుద్ధ విదియ రోజు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగా నర్సంపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆదివారం పవిత్ర నది జల కలశములతో శ్రీ శివాంజనేయ స్వామి గుడి వద్ద నుండి ఊరేగింపుగా అమ్మవారి గుడికి వచ్చి 108 అష్టోత్తర గట గోక్షిర అభిషేకము నిర్వహించారు. అనంతరం వాసవి హోమము నిర్వహించారు. సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ పారాయణంతో ఈ కార్యక్రమం ముగిస్తుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అంచురు కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, శింగిరికొండ మాధవశంకర్, వంగేటి గోవర్ధన్, గద్రెపల్లి శ్రీను, బాదం విజయ్, నాగమల్ల రమేష్, చకిలం కృష్ణమూర్తి, సింగిరికొండ రజిని మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చేతిపంపును సద్వినియోగం చేసుకోవాలి

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

గ్రామస్తులు చేతి పంపును సద్వినియోగం చేసుకోవాలని ఈర్స ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఎల్లయగూడెం గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడానికి బోరు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ఆకుల అశోక్, శ్రీకాంత్, శివ, సర్పంచ్ మంద జయ, జనార్ధన్, విజయకుమార్, సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దొంగల ముఠా.. పోలీస్‌ల వేట

- వారం రోజులుగా దొంగల సంచారం - వరుసగా దొంగతనాలు
- గ్రామాల్లో పని చేయని సీసీ కెమెరాలు - భయాందోళనకు గురవుతున్న ప్రజలు
- గ్రామాల్లో రక్షక దళాల ఏర్పాటుకు చర్యలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు
- ప్రత్యేక బృందాలతో దొంగల కోసం గాలింపు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** వరుసగా దొంగతనాలు చేసుకుంటూ సంచరిస్తున్న ముఠా సభ్యులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గ్రామాల్లో చివర నివాసం ఉంటున్న ఇండ్లను, తాళాలు వేసిన వాటినే టార్గెట్‌గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న ముఠాతో ప్రజలకు కంటి మీదు కునుకులేకుండా పోయింది. ప్రతి రోజు మండలంలో ఏదో గ్రామంలో దొంగతానికి పాల్పడుతూ పోలీస్‌లకు సవాలుగా మారారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నప్పటికీ, వారికి చిక్కకుండా దొంగతనాలను యధేచ్ఛగా చేస్తున్నారు. దొంగల ముఠాను పట్టుకునేందుకు పోలీస్‌లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మరి గాలింపు చర్యలు చేపట్టారు. దొంగలు సైతం సీసీ కెమెరాలకు దొరకకుండా ముసుగులు ధరించడంతో పాటు,ఫ్రింగర్‌ప్రింట్స్ లభించకుండా చేతులకు గ్లౌజ్‌లు వేసుకొని దొంగతనాలకు పాల్పడడం విశేషం. దీంతో పోలీస్‌లకు ఎలాంటి క్లూ లభించకపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే కోనరావుపేట మండలంలో వరుసగా మూడు రోజులుగా ఆయా గ్రామాల్లో దొంగతనాలు చేశారు. ఈ ఘటనలో విలువైనా బంగారు అభరణాలు, వెండి నగదును సైతం ఎత్తుకెళ్లారు. గత కొద్ది రోజులుగా గ్రామాల్లో అనుమానితులు సంచారిస్తున్నారని, కొత్త వ్యక్తులు వాహనాల్లో గ్రామాలకు రావడం, వారు ఎవరూ, ఎక్కడి నుంచి వస్తున్నారో, ఎక్కడికి వెళ్లుతున్నారో ప్రజలకు అర్థం కాకపోవడం, ఈ దొంగతనాలు జరగడంతో భయాందోళనలో ఉన్నారు.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు పని చేయకపోవడం, మరికొన్ని గ్రామాల్లో పని చేసే సీసీ కెమెరాలకు చిక్కకుండా దొంగలు జాగ్రత్తలు పడ్డారు. కానీ మర్తన్‌పేట గ్రామంలో ఉన్న సీసీ కెమెరాకు ముసుగులు, చేతులకు గ్లౌజ్‌లు వేసుకోని, చేతిలో ఆయుధాలు పట్టుకొని ఇద్దరు సభ్యులు సంచరిస్తున్న ముఠా చిక్కింది. వాటి ఆధారంగా దొంగల ముఠాను పట్టుకునే పనిలో పోలీసులు ఉన్నారు. అంతకు ముందు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండేలా ఎస్సై అంజనేయులు నేతృత్వంలో అవగహన కల్పించేలా పనిలో పడ్డారు. గ్రామాల్లో రక్షక దళాలు ఏర్పాటు చేయడంతో పాటు యువకులను చైతన్యం చేసి, రాత్రి వేళల్లో గస్తీ తిరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి పూట గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ఇతర గ్రామాలకు వెళ్లె సమయంలో ఇంట్లో విలువైనా వస్తువులు, నగదును భద్రపరచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే పక్కంటి వారికి సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్‌లు సూచిస్తున్నారు. ఎందుకంటే ఆ ప్రాంతంలో పోలీసులు రాత్రి పూట పెట్రోలింగ్ చేపట్టడం జరుగుతుంది.

**మంకీ క్యాప్‌లు ధరించి దొంగతనాలు..** ఇటీవలలో మండలంలో వరుసుగా జరుగుతున్న దొంగతనాలు ముసుగులు ధరించి, దొంగతనాలకు పాల్పడుతున్నారు. మంగళ్లపల్లిలో మూత్ర విసర్జనకు వెళ్లుతున్న మహిళల పై ఇద్దరు మంకీ క్యాప్‌లు ధరించిన దొంగలు మెడలో పుస్తెలతాడుతో పాటు చెవుల కమ్మలు ఎత్తుకెళ్లారు. అక్కడి నుంచి మర్తన్‌పేట గ్రామంలో సైతం ఇద్దరు యువకులు మంకీ క్యాప్‌లు ధరించి, చేతులకు గ్లౌజ్‌లు ధరించి, మూడు ఇండ్లలో దొంగతనం చేసి, విలువైనా బంగారం, వెండి, నగదును ఎత్తుకెళ్లారు. నిమ్మపల్లిలో సైతం రెండు ఇండ్లలో దొంగతనం ఈ ముఠా సభ్యులే చేసి ఉంటారనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు.

**నిర్వహణలో నిఘా నేత్రాలు...** గతంలో అన్ని గ్రామాల్లో పోలీస్‌లు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహాయంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సీసీ కెమెరాల మానిటర్ ఏర్పాటు చేయగా, వాటిని పర్యవేక్షించాల్సిన వారు లేకపోవడంతో పని చేయకుండా పోయాయి. పంచాయతీ కార్యదర్శులకు వాటి నిర్వహణ బాధ్యత అప్పగిస్తే, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు సక్రమంగా పని చేసేవి. గ్రామాల్లో జరిగే దొంగతనాలను పోలీస్‌లు వెంటనే చేధించే అవకాశాలు మెండుగా ఉండేవి. కానీ వాటిని పట్టించుకునే వారే లేకపోవడంతో మండలంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు చొరవ తీసుకోని, సీసీ కెమెరాల నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

**భయాందోళనలో ప్రజలు...** గ్రామాల్లో అనుమానితుల వ్యక్తులు,వాహనాల పై తిరగడం, వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల చిన్న పిల్లల కిడ్నాప్ సంఘటనలు, వాటికి సంబంధించిన వార్తలు వాట్సప్,ఫేస్‌బుక్‌లో విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో గ్రామాల్లో తల్లిదండ్రులు, ప్రజలు జంకుతున్నారు. పిల్లల్ని బయటకు పంపించేందుకు తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా గ్రామాల్లో ఎవరైనా అనుమానంగా వ్యక్తులు సంచరిస్తే పోలీస్‌లకు సమాచారం అందించాల్సిన బాధ్యత అందరి పై ఉంది.

## పౌర హక్కుల సంఘం నేత కిడ్నాప్‌ను ఖండిస్తున్నాం

- ప్రభుత్వమే పోగుల రాజేశంను రక్షించాలి
- పొంతన లేని పోలీసుల సమాచారం
- రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదవ కుమార స్వామి



**బుగ్గారం,ప్రభాతవార్త :** పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ కోశాధికారి పోగుల రాజేశం ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేయడాన్ని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదవ కుమార్ స్వామి తదితరులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం,పోలీసులు స్పందించి పోగుల రాజేశంను కిడ్నాపర్ల నుండి రక్షించాలని కోరారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన రాజేశంను తన ఇంట్లో నుండి 11 ఫిబ్రవరి 2024 ఆదివారం ఉదయం 9 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు రెండు కార్లలో వచ్చి బలవంతంగా పోగుల రాజేశంను కొట్టి తీసుకెళ్లడం జరిగిందన్నారు.వెంట వెళ్లిన రాజేశం భార్య మల్లవ్వను సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకుపోతున్నామంటూ కొంత దూరం తీసుకుపోయిన తర్వాత కార్లో నుండి దింపివేసి వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా ప్రశ్నించే గొంతుకలుగా ఉన్న పౌర హక్కుల సంఘం కార్యకర్తలు, రచయితలు, జర్నలిస్టులు, మేధావులను బిజెపి కేంద్రంప్రభుత్వం, చత్తీష్‌ఘడ్ రాష్ట్రప్రభుత్వాలు అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, అక్రమ సోదాలు,చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణప్రభుత్వం వీటన్నిటిని ఆపివేయాలని డిమాండ్ చేశారు.పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదవ కుమారస్వామి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్షులు పుల్ల సుచరిత, ఉపాధ్యాక్షుడు నార వినోద్,సహాయ కార్యదర్శి గడ్డం సంజీవ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు కాద రాజన్న,మోటపలుకుల వెంకట్,రాజేశం,భార్య పోగుల మల్లవ్వ, కొడుకు పోగుల శ్రీను తదితరులు ఉన్నారు.

## ముస్తాబాద్ మండలంలో పోలీసుల గస్తీ

- జిల్లాలో వరుస దొంగతనాల నేపథ్యంలో పోలీసుల పెట్రోలింగ్



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ మండలాల్లో జరుగుతున్న వరస దొంగతనాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలంలో ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు. అర్ధరాత్రి మొదలు తెల్లవారుజాము వరకు ప్రతి గ్రామంలో పోలీసులు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ సందర్బంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి విపిఒ, గ్రామ రక్షణ దళాలతో మాట్లాడారు. గ్రామంలో పురవీధుల్లో గ్రామ రక్షణ దళాలు గస్తీ చేపట్టాలని సూచించారు. ప్రతి రోజూ రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు గస్తీ చేపట్టాలని తెలిపారు. దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, పోలీసులు ఇచ్చే తగు సూచనలు, సలహాలను పాటించాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి ఎవరూ ఊళ్లకు వెళ్లవద్దని, ఒకవేళ ఊళ్లకు వెళితే పోలీసు వారికి గానీ, నమ్మకమున్న పక్కింటి వారికి గానీ సమాచారం అందించాలని, ఊళ్లకు వెళ్లే సమయంలో ఇంట్లో విలువైన ఆభరణాలు, నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో, లేక నమ్మకం ఉన్న వారికి అప్పగించి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాల్ నర్సయ్య, పోలీస్ సిబ్బంది, గ్రామ పోలీసు అధికారులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ సమీపంలో భీష్మానగర్‌కు చెందిన కొండ్ర సాగర్ ఇటీవల వాగు నీటిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందగా, మృతుని కుటుంబానికి అతని ప్రాణ స్నేహితుడు బింగి నరేష్-మౌనిక దంపతులు రూ.4 లక్షలు 50 వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే దహన సంస్కారాలు ఇతర ఖర్చులకు రూ.40 వేలు కూడా ఇచ్చినారు.మిత్రుడు కొండ్ర సాగర్ మృతుని నరేష్ జీర్ణించుకోలేకపోయాడు.చలించి పోయిన నరేష్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.ఈ సందర్బంగా బింగి నరేష్-మౌనిక దంపతుల సహృదయతకు ఆరుమల్ల హరి (బోర్ వెల్) సూరజ్ శివశంకర్, తోపారపు రవి, ఆరుముళ్ల నారాయణ, తప్ప లక్ష్మీనారాయణ,సిరికొండ గంగరాజం, తదితరులు అభినందించారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఆదివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి ఆదర్శప్రాయుడు,ఆయన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎపిఎస్ రాజు,జిల్లాప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,నరేందుల శ్రీనివాస్, ఒడ్డపెల్లి మురళీధర్,బాషెట్టి దుబ్బరాజం,బొందుకూరి శ్రీనివాస్, సిరిపురం గంగారాం, నాయిని సంజీవ్‌రావు, సంపత్‌రావు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అంజేత



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్ కు చెందిన హనుమంతు సుబ్బారావు శనివారం రాత్రి స్వర్గస్తులయ్యారు.ఇట్టి విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి రేండ్ల కుమారస్వామి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంత్యక్రియల కోసం సుబ్బారావు కుటుంబానికి ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండల ప్రజలు ఇటీవల కాలంలో జరుగుతున్న వరస దొంగతనాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్‌గా చేసి దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని, తీర్థయాత్రలు, విందులకు ఇంటిని వదిలి వెళ్లాల్సి వస్తే చుట్టూ పక్కల వారికి తెలపవడం, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇంటిలో నగదు, విలువైన ఆభరణాలు ఉంచకుండా చూసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో పిల్లలను ఎత్తుకు వెళ్తున్న గ్యాంగ్ అంటూ వస్తున్న వధంతులను నమ్మవద్దని పేర్కొన్నారు.

# పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలి

కోదాడ రూరల్, ప్రభాతవార్త :
కోదాడ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావులు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి పట్టణ ప్రజల ఆదరాభిమానాలు పొందాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ళ సీతారామయ్య అన్నారు. ఆదివారం మున్సిపాలిటీకి నూతనంగా చైర్మన్, వైస్‌చైర్మన్‌లుగా ఎన్నికైన సందర్భంగా సంఘ సభ్యులతో కలిసి వారిని ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం సహ కారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచు కుని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు,



బొల్లు రాంబాబు, విద్యాసాగర్, వెంకటేశ్వరరావు, వరప్రసాద్‌రావు, భ్రమరాంబ, శోభ, రఘు, భిక్షం, రుక్మిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.




## సిసి రోడ్ల, శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభం

మునగాల ప్రభాతవార్త:



వెంకట్రామపురం గ్రామంఒల సిసి రోడ్ల నిర్మాణ పనులకు, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్టు వెంకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కవులకు ఘనసన్మానం

నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :



స్థానిక ధాత్రీయ సంస్థల కవియాత్ర ముగింపు సమావేశం ఆదివారం సభ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశము చిలివేరి సాహితీ సేవ కళాపీఠం ఆధ్వర్యంలో లింగమూర్తి పర్యవేక్షణలో జరిగింది. సుమారు 60 మంది కవులను ఘనంగా సన్మానించారు. ధాత్రీయ సంస్థలు అందిస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేశారు. నేటి సమాజంలో కవుల పాత్రను తెలియజేశారు. తెలుగు సాహిత్యాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి నాయుడు, శంకర్, కృష్ణమూర్తి, ఎస్.ఎస్.రావు, వెంకట్, పురుషోత్తం, ప్రకాష్, విల్సన్, నర్సింహా, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ

నడిగూడెం, ప్రభాతవార్త :
మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం కింద అర్హులైన వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను ఆదివారం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు పంపిణీ చేశారు. గతంలో దరఖాస్తులు చేసుకోగా ప్రస్తుతం మంజూరు కావడంతో వారికి అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు కోటి గ్యాస్ కనెక్షన్‌లు ఉచితంగా అందజేశారని అన్నారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, పద్మ, సునీత, కొండలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత

మునగాల ప్రభాతవార్త:



ఆదివారం ముస్కుల విరశేఖర్ మృతిచెందిన కారణంగా వారి కుటుంబానికి ఆసరాగా ఎన్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా క్వింటా బియ్యం అందించారు. వారి కుటుంబానికి తోడుగా బాసటగా కెఎన్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఈ సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌కేఆర్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా చదవాలి

నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :



స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవన నైపుణ్యాలు, విజయ రహస్యాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. మానసిక వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ .. విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదవా లన్నారు. జీవితంలో ఎదురయ్యే అపజయాలు, విజయాలకు బాటలు వేస్తాయని అన్నారు. విజేతల, గొప్ప వ్యక్తుల అపజయాల నుండి పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని, ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. ఆసక్తితో చదువు కొనసాగించాలని పేర్కొన్నారు. కాలం విలువైనది, పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. బాలికలకు అభిరుచి పరీక్ష నిర్వహించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జగన్నాథం, స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

## ఈనెల 13న నల్లగొండలో జరిగే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

పెద్దవూర, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



ఈనెల 13న నల్లగొండలో జరిగే కేసీఆర్ సభ పెద్దవూర మండల సన్నాహక సమావేశంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పక్షపాతి యంగ్ అండ్ డైనమిక్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి ట్రైకర్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జటావత్ రవినాయక్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఎంపీపీ నలహాదారు అనురాధసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంతయ్యయాదవ్, రాష్ట్ర నాయకులు అంజయ్యయాదవ్, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ శ్రీకర్‌నాయక్ రమావత్ శంకర్‌నాయక్, రైతు అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ఎంపీసీ మాజీ డైరెక్టర్ లక్ష్మణ్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, శ్రీరాములునాయక్, శంకర్‌నాయక్, శంకర్, శ్రీను, కృష్ణ, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, బాస్కర్, శ్రీనివాసచారి, శంకర్, మల్లికార్జున్‌నాయక్, చెన్ను వెంకట్‌రెడ్డి, గోపి నాయక్, శంకర్‌నాయక్, ప్రసాద్‌నాయక్, శ్రీను నాయక్, గోలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

నడిగూడెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :
స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించిన వీటీజీ సెట్ -24 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 480 మంది విద్యార్థులకు గాను 460 మంది



విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు 20 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యినట్లు ప్రిన్సిపల్, ఛీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్ ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోని అనుమతించారు. పకడ్బందీగా పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రంలో మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంటల్ ఆఫీసర్ అప్పారావు, పరిశీలకురాలు అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మల్లాపూర్ ఎస్సైకి సన్మానం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ ఎస్సైగా నవీన్‌కుమార్ మల్లాపూర్‌లో రెండు సం.లు విధులు నిర్వహించి అందరికి అందుబాటులో ఉండి యువతను సన్మార్గం వైపు నడిపించి బదిలీపై కథలాపూర్ వెళ్తున్న తరుణంలో ఆయనను దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఎర్ర రమేష్ అడ్వకేట్, అంబేద్కర్ సంఘాల మండల నాయకులు దళిత రాజు, ఉయ్యాల లక్ష్మణ్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యం రఘు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టి ప్రతిపక్షాలను నిలదీసి ప్రజా సమస్యలను అడిగిన నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం అసెంబ్లీ సమావేశాల అనంతరం తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను మండంలోని ఎ.పి.లింగోటం గ్రామస్థులు ఆయనను ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా గ్రామంలోని పలు సమస్యలను ఆయనకు విన్నవించి పరిష్కరించాలని కోరారు. మండలంలోని ఎ.పి.లింగోటం, పోతినేనిపల్లి, యడవెల్లి, నార్కెట్‌పల్లి గ్రామాల శివారులో చిరుత పులి సంచరించడం ఆయా గ్రామాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తుందని ఆయనకు విన్నవించగా ఎస్సై మరియు ఫారెస్టు డిపార్ట్‌మెంటు ద్వారా సమాచారం తెలుసుకుని తగిన ్యలు తీసుకోవాలని ఆదేశించారని, అదే విధంగా తమ గ్రామంలో శివాలయం వద్ద ఉన్న వాటర్ ప్లాంట్ లో పాత మిషన్‌ను తొలగించి కొత్తదానిని ఏర్పాటు చేయాలని సర్పంచ్ నూకల శంకర్ ఆధ్వర్యంలో ఆయనను కలిసిన నాయకులు కోరగా ఆయన ఎమ్మెల్యే నిధులనుండి వాటర్ ప్లాంట్‌ను వెంటనే మంజూరు చేశారని తెలిపారు.సమస్యల గురించి తెలపగానే వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో యాదవ సంఘం చైర్మన్ పల్లగొర్ల లింగయ్య, ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థి ఉపాధ్యాయ నాయకులు గద్దగూటి యాదగిరి, మలిదశ ఉద్యమకారుడు కొత్తపేట స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పెండ్ల పత్రికలు పంచడానికి వచ్చి తిరిగిరాని లోకాలకు వెళ్ళిన శివ

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



బంధువులందరినీ పిలుచుకుని ఘనంగా పెళ్ళి వేడుకలు చేసుకోవాలని కలలు కంటూ తన పెళ్ళి పత్రికలు పంచడానికి వచ్చిన యువకుడు తిరిగిరాని లోకాలకు వెళ్ళిన సంఘటన శనివారం రాత్రి మండల శివారులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి జిల్లా మోత్కూరు గ్రామానికి చెందిన సకినాల శివకుమార్ (26) ఈ నెల 18 న తన వివాహం ఉందని తెలిపి నార్కట్‌పల్లిలోని తన బంధువులకు పెళ్ళి పత్రికలను అందజేయడానికి తన బంధువు అప్పిశెట్టి నితిన్‌తో కలిసి వచ్చిన శివకుమార్ బంధువులకు పెళ్ళిపిలుపులను అందజేసి రాత్రి 11:30కు తిరిగి మొత్కూరుకు తన ద్విచక్రవాహనంపై బయలుదేరగా మార్గమధ్యలో అమ్మనబోలు గ్రామ శివారులో వాహనం అదుపు తప్పి రోడ్డు ప్రక్కన పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి.కాగా చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారాకామినేని అస్పత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.నితిన్‌కు ఎటువంటి గాయాలు కాలేదు.మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

# ఛలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**యువజన మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** కృష్ణానది జిల్లాలో తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యువజన విభాగం చిట్యాల మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజురెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సాగునీటి ప్రయోజనాలను కాపాడేందుకు ఏర్పడిందని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మీద కేంద్రం ఎన్ని ఒత్తిళ్లను తీసుకొచ్చినా కృష్ణాజలాల హక్కులను కృష్ణా రివర్ బోర్డుకు ఇవ్వకుండా కాపాడారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పనంగా కృష్ణానది జలాల హక్కును కేంద్రానికి అప్పగించడం వల్ల ఉమ్మడి జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు బిఆర్ ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ హాజరవుతున్నందున రైతులు, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత భారీగా తరలిరావాలని తుమ్మల నాగరాజు రెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



త్యాగానికి, శాంతి మరియు సేవకు ప్రతీకగా నిలవాలని సందేశమిచ్చి తన జీవితాన్ని అర్పించి ధర్మబోధ చేసిన ఆర్యవైశ్యుల కులదైవం పార్వతీ దేవి అంశ అయిన శ్రీ వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్క రించుకుని నార్కట్‌పల్లి మండల శివారులోని అమ్మలకోవెల దేవా లయంలో ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ రుక్మిణిల ఆధ్వర్యంలో ఆలయంలో నెలకొన్న వాసవీమాబ విగ్రహాలకు పంచామృతాభిషేకములు, పట్టువస్త్రాలంకరణ, ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.పట్టణ కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు పూజాది కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని అర్చించారు.మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ధర్మబద్ధంగా ఉండేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నాని ఆయన అన్నారు.

# గోడపత్రిక ఆవిష్కరణ

*చిట్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వయ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో ఆదివారం సిఐటియు వివిధ ప్రజా సంఘాల నాయకులతో నాయకులతో కలిసి దేశ వ్యాప్త గ్రామీణ బంద్ గోడ పత్రికలను విడుదల చేశారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపే ఈ సమ్మెకు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొననున్నందున రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు అరూరి శ్రీను, సిఐటియు నాయకులు రాచకొండ శ్యాంసుందర్, రుద్రవరం మహేష్, కడగంచి నర్సింహ్మా, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐతరాజు గోపాల్,శ్రీను, దేశబోయిన లింగస్వామి, చంద్రమౌళి, ఎల్లయ్య పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*చిట్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం నాడు నల్లగొండలో జరిగే కార్యక్రమానికి వెళుతున్న మంత్రిని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కౌన్సిలర్ రెముడాల లింగస్వామి, జిట్టా చంద్రకాంత్, తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి నగదు అందజేత

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మర్రి శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం మృతుడి కుటుంబానికి పంపించిన రూ. 10వేల నగదును ఆ పార్టీ జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి గ్రామ నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్ నాయకులు పందుల గోపాల్, కురుపాటి లింగయ్య, మేడబోయిన శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, మర్రి శ్రీకాంత్, మర్రి సత్తయ్య, మర్రి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలరాం మృతి పార్టీకి తీరని లోటు

*చిట్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*



మండలంలోని వట్టిమర్తి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు శీలా బలరాం (92) ఆకాల మరణం పట్ల పార్టీ కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు బలరాం మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. నర్రా రాఘవరెడ్డి సలహా మేరకు సిపిఎం అభివృద్ధికి బలరాం చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రాచమళ్ళ రాంచంద్రం, రాచకొండ శ్యాంసుందర్, శీలా రాజయ్య, చిట్యాల సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, నారాబోయిన శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా, ప్రజా జీవితంలో పాలన సంస్కరణలు, సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం దక్కించుకున్న టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని టిడిపి గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సిమ లింగయ్యలు ఆదివారం ఒక సంయుక్త ప్రకటలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లోనే అధికారిన్ని దక్కించుకోవడం అరుదైన ఘనత అన్నారు. తెలుగ జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇచ్చి ఆయన కీర్తిని చిరస్మరణీయం చేయాలని వారు పేర్కొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల కుంభకోణం

**- ఏపీఎస్ఎఫ్,ఏఐఎస్ఎఫ్డీ సంఘ నాయకులు బొట్లనరేష్, నాగరాజు**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :*

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ గురుకులాలు, పాఠశాలల్లో గిరిజన హాస్టల్లో భారీగానే కుంభకోణం జరిగిందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా పలు పత్రికల్లో కూడా రావడం జరిగిందని అయినా కూడా జిల్లా ఉన్నతాధికారులు స్పందించడం లేదని ఏపీ ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్డీ సంఘ నాయకులు బొట్ల నరేష్, నాగరాజు తెలిపారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ, మైనార్టీ గురుకుల పాఠశాలలతోపాటు ఇతర ప్రభుత్వ సంస్థలలో పనిచేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్ వివిధ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకోసం సంబంధిత అధికారులచే పత్రికా ప్రకటన జారీ చేస్తారు కానీ అలాంటి పత్రిక పక్కన లేకుండా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు భర్తీచేసిన సంఘటన పలు దినపత్రికల్లో వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకోవడం చాలా భాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా అర్హులైన నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు తీసుకుని ఉద్యోగ నియామకాలు చేశారని, ప్రజాసంఘం నాయకులు, విద్యార్థి నాయ కులు సంబంధిత జిల్లా కలెక్టర్లకు చెప్పిన ప్పటికీ కూడా ఫలితం శూన్యం. ఎక్కడైనా ప్రభుత్వ సమస్యలు, ఖాళీగా ఉన్న పోస్టుల గురించి సంబంధిత జిల్లా కలెక్టర్ ప్రత్యేక ప్రకటన చేసి అభ్యర్థుల యొక్క విద్యార్హత దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులు ప్రకటన జారీ చేస్తారు. ఇటీవల కాలంలో మహబూ బాబాద్ మెడికల్ కళాశాలలో ఎలాంటి పత్రిక ప్రకటన లేకుండా మెరిట్ లేకుండా ఔట్ సోర్సింగ్ నియామకాలు చేపట్టిన ఔట్ సోర్సింగ్ ఏజెన్సీపై జిల్లా కలెక్టర్లు స్పందించి ఏజెన్సీ నియామకాలపై దర్యాప్తు చేపట్టి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఏజెన్సీల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగం కోసమై లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఏజెన్సీల వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాల్సిందిగా ఏపీఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్డీ సంఘ నాయకులు నరేష్, నాగరాజు డిమాండ్‌చేశారు.



# ప్రొఫెసర్ మురళీధర్షన్‌కు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

**-ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ప్రొఫెసర్ ఎల్.పీ.రాజ్‌కుమార్**

*ప్రభాతవార్త, వరంగల్:*

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా షెడ్యూల్ కులాలకు రిజర్వు చేయబడింది కనుక, ఈ సీటు అత్యున్నత విద్యావంతులైన ఎస్సీ కులానికి చెందిన వారికి కేటాయిస్తే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలు నిజమవుతాయని ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ప్రొఫె సర్ ఎల్.పీ.రాజ్‌కుమార్ అన్నారు. అంబేద్కర్ కన్నటువంటి ఎడ్యుకేషన్ ఫిలాసఫీ, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ, ఆయన ఆశయ సాధనలో ముందుకెళ్తూ, మా జాతికి వన్నె తెచ్చేటువంటి ఉత్తమమైన వ్యక్తికి, అవసరమైతే దేశ శ్రేయస్సు కొరకు ఎన్ని అవరోధాలు వచ్చినా ముందుకు సాగి పోతూ, సమస్యలను పరిష్క రించ గలిగిన, అన్ని భాషలలో ప్రావీణ్యం కలిగినటు వంటి బహు భాషా కోవిదుడ అయిన ప్రొఫెసర్ మురళీదర్షన్‌కు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించా లని, కాంగ్రెస్ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ సీటు కేటాయించగలరని ప్రొఫెసర్ సమ్మయ్య, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ, ప్రొఫెసర్ ఎల్.పీ. రాజ్‌కుమార్, ఇతర అధ్యపక బృందం కాంగ్రెస్ అధిష్టా నానికి విజ్ఞప్తి చేశారు. అధ్యాపకులుగా మాకు తెలిసిన అత్యున్నతమైన బయోడేటా కలిగిన ప్రొఫెసర్ అయినటువంటి మురళీ దర్శన్‌కు వరంగల్ పార్లమెంట్ సీటు కేటాయిస్తే ప్రజలందరూ కూడా సరైన న్యాయం చేయగలిగిన సమర్థుడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.





# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

*గణపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి నా ప్రధాన, ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మడంలంలోని పలు గ్రామాలలో చెల్పూర్, బసవరాజుపల్లి, పరశురాంపల్లి, వెంకటేశ్వర్లపల్లి, కొండాపూర్, సీతరాంపూర్, అప్పయ్యపల్లి, బంగులపల్లి, గాంధీనగర్, లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయాల గూడెం, గణపురం, మైలారం, గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ నరేష్, డిఈ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ మురళీధర్ రావు, ఎంపిపి రజిత-రవీందర్, వైస్ ఎంపిపి విడిదివనేని అశోక్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, పిఏసిఎస్ ఛైర్మన్‌లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, కన్నెబోయిన కుమార్, సీనీయర్ నాయకులు ఎర్రబెల్లి రామేశ్వరరావు, చింతరెడ్డి సమిరెడ్డి, పొట్ల నగేష్, ముత్యాల రాజయ్య, కాల్వ రాంరెడ్డి, ఒద్దుల అశోక్ రెడ్డి, భాస్కర్ రావు, మాదం మమత-సుధాకర్, మునిగాల రమేష్, ఒరుగంటి కృష్ణ, ఎంపిటీసీలు లావణ్య కుమార్, కాలియా సాగర్, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# మోగనున్న పెళ్లి బజాలు

**నేటి నుంచి ఏప్రిల్ 26 వరకు మంచి ముహూర్తాలు**

**మాఘమాసంలో ఫుల్ పెళ్లిలు**

**ఫంక్షన్ హాళ్లు, బట్టల షాపులు, కేటరింగ్‌కు ఫుల్ గిరాకి**

*వరంగల్, ప్రభాతవార్త:*

ఎప్పుడెప్పుడా అంటూ ఎదురుచూస్తున్న వారికి మంచి ముహూర్తాలు రానే వచ్చాయి. ఈనెల 11వ తేదీ నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు దివ్యమైన ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. ఇది కానీ దాటిపోతే ఆ తర్వాత చాలా కష్టం అంటున్నారు. దీంతో జిల్లాలో పెళ్లి జోష్ కనిపిస్తోంది. ఇందుకు పట్టణాలు, పల్లెలులో పెళ్లి బజాలు మార్మోగనున్నాయి.

« ¡¶ « ﬁ “ . .

ఈనెల 11వ తేదీ నుంచి మాఘమాసం ప్రారంభమవుతుండడంతో జిల్లాలో పెళ్లిల సందడి మొదలైయ్యాయి. జిల్లాలోని ఫంక్షన్ హాల్స్, ప్రముఖ ఆలయాలల్లో వివాహాలు జరుకుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 11 న ప్రారంభం కానున్న వివాహాలు ఏప్రిల్ 26 వరకు కొనసాగునున్నాయి. ఈ క్రమంలో మంచి రోజుల్లో వేలాది పెళ్లిలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు. మూడు నెలల తర్వాత మూఢం, శూన్యమాసం వస్తుండడంతో మధ్యలో పెళ్లిళ్ల ముహూర్తాలకు బ్రెక్ పడనుంది. ఆ తర్వాత శ్రావణ మాసంలోనే మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. పెళ్లి ముహూర్తాలు ప్రారంభం కావడంతో ఈ తరహా వ్యాపారాలు జోరందుకున్నాయి. పెళ్లిళ్లు నిశ్చమైన వారు ఇప్పటికే ఆ పనుల్లో బిజీగా ఉన్నారు. వివాహాలు చేసుకునే వారి స్థోమతను బట్టి బ్యాండ్ నుంచి ఫుడ్ వరకు, పంతుల నుంచి అప్పగింతల



# రాష్ట్ర అధ్యక్షునిగా కమర్తపు మురళీ ప్రమాణ స్వీకారం

**శుభాకాంక్షలు తెలిపిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్**

*పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో తెలంగాణ పద్మశాలి సంఘం అఖిల భారత పద్మశాలి అనుబంధ రాష్ట్ర అధ్యక్షులుగా కమర్తపు మురళీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి లయన్, పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డా.ఆడెపు రవీందర్ రాష్ట్ర అధ్యక్షునికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్. జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, మార్గం ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగంట్ల స్వామిని కలిసి పద్మశాలి సంఘం శాశ్వత సభ్యత్వం గురించి చర్చించారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*ప్రభాతవార్త-కరీమాబాద్:*

నూతన బస్సుల ప్రారంభోత్సవ సందర్భంలో ఆదివారం ముఖ్యమంత్రి ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరిస్తారని కార్మికులందరూ అలాగే యూనియన్లుగా మనమందరం ఆశించామని తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ.అశ్వత్థామ రెడ్డి అన్నారు.కాని దురదృష్టవశాత్తు అధికారులు ముఖ్యమంత్రికి తప్పుడు సమాచారం ఇచ్చి కార్మికుల ఆశలపై నీళ్లు చల్లి ప్రధాన అంశాలైన విలీన ప్రక్రియ,పిఆర్సి, ఆర్టీసీకి రావలసిన బకాయిలు, యూనియన్ల పునరుద్ధరణ,ఉద్యోగ భద్రత లాంటి ముఖ్యమైన అంశాలపై ఎలాంటి పరిష్కారం చూపకుండా కేవలం కంటి తుడుపు చర్యగా బాండ్ల డబ్బులు అనౌన్స్ చేయడం జరిగింది.ఆర్టీసీ యూనియన్లుగా మనమందరం దీనిని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకై అన్ని యూనియన్ల నాయకులు(జనరల్ సెక్రటరీ అండ్ ప్రెసిడెంట్‌లు) తేదీ ఫిబ్రవరి 13,2024 రోజున ఉదయం 11గంటలకి మా తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆఫీస్‌లో సమావేశం నిర్వహిస్తునామని అన్నారు.కావున ఈ సమావేశమునకు దయచేసి యూనియన్‌కి ఇద్దరు చొప్పున హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# బాలసంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపు

*పర్వతగిరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసంస్కార్‌తో విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందుతాయని రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్ తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం 7గంటల నుండి 12 గంటల వరకు బాల సంస్కార్ ప్రోగ్రాము ను నిర్వహిస్తు న్నారన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, మండల కేంద్రంలో రామకృష్ణసేవా సమితి ప్రాంగణంలో నిర్వహిస్తు న్నామన్నారు. ముఖ్య అతిథిగా ఇటీవల ఉద్యోగం పొందిన కంటెం సంతోష్ విద్యార్థులకు స్వామి వివేకనందని, తన యొక్క అనుభవాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పర్వతగిరి చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి బాధ్యులు టీచర్ రమేష్, వివేక్, రణదీర్, చిదురాల సంధ్య, బిక్షపతి, తది తరులు పాల్గొన్నారు.

# ఇంకా ఊపు తగ్గని ఉగ్రరూపం...!

**అదనపు కలెక్టర్ చేసిన దాడుల నుండి తేరుకోని గ్రామస్తులు**

**మళ్ళీ గుడిసెలు వేసుకుంటున్న మేడారం గ్రామస్తులు**

**మా బ్రతుకు దెరువు కూర్చారని ధ్వజం**

**స్థానికులపై అధికారుల దౌర్జన్యం**

**ఏంటని కొట్లాటకు దిగిన వైనం**

**అడ్డుకున్న పోలీసులకు బ్రతుకు దెరువు చెప్పాలని ప్రశ్నించిన మహిళలు**

**ఖచ్చితంగా దుకాణాలు ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పిన గ్రామస్తులు**

**సీతక్క వచ్చి ఆపుతుందో పోలీసులు అడ్డుకుంటారో చూస్తాం**

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారంలో గుడిసె వాసుల ఆగ్రహాజ్వాలలు ఇంకా తగ్గలేదని అనిపిస్తుంది. శనివారం రోజు రోడ్డుకు ఇరువైపులా వేసిన దుకాణాలను అధికారులు జేసీబీలతో ధ్వంసం చేసిన విషయం విధితమే. ఈ సంఘటన నుండి తేరుకోకముందే మళ్ళీ తాజాగా ఆదివారం భారీ ఎత్తున



మహిళలు, యూత్ సంఘం సభ్యులు, పూజార్లు దుకాణాలను వేసుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడికి పోలీసులు దిగారు. జిల్లా అధికారులు కూడా చేరుకుని స్పెషల్ పార్టీ పోలీసులను మొహరించారు. ఇక్కడ గుడిసెలు వేసుకోవద్దని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఆదేశాలు చేసి నాలుగు రోజుల ముందే నోటీసులు జారీ చేశామని తెలిసిందన్నారు. అయినప్పటికి ఇంకా మీరంతా ఊపు తగ్గని ఉగ్రరూపంలో ఉన్నట్లుంది అని పోలీసు అధికారులు అన్నారు. ఈ క్రమంలో పనులు చేసే మహిళలు అంతా ఒక్కసారిగా పోలీసు లను చుట్టుముట్టారు. సీతక్క చెప్పిందని అదనపు కలెక్టర్ చెప్పడం ఏమిటి ? ఆ సీతక్కను రమ్మనండి .. అప్పుడే మేమేంటో ఆమెతో మాట్లాడు కుంటాం అని పోలీసులతో చెప్పారు.

**-గుడిసెలు కూలిస్తే ఊరుకోం**

జాతరలో దుకాణాలు పెట్టుకుని పొట్టకూటి కోసం పైసో పరకనో సంపాదించు కుంటున్నాం. అలాంటి మా గుడిసెలను కూలిస్తే ఊరుకోమని మహిళలు అంతా గట్టిగా నొక్కి చెప్పడంతో పోలీసు అధికారులు ఆశ్చర్య పోయారు. సంయ మనం పాటించాలని అప్పుడే మీకు న్యాయం జరుగుతుందని పోలీసు అధికారులు అనడం హస్యా స్పదంగా ఉందని మహిళలు అన్నారు. అంతే కాకుండా చినడానికి తిండి లేకుండా పస్తులు ఉంటూ దుకాణాలు అమ్ముకుంటున్న తమపై ఇంత ఘోరంగా విరుచుకుపడుతున్నారని మహిళలు అన్నారు. ఇప్పటికైనా మాకు ఏదో ఒక దారి చూపమని పోలీసులతో అన్నారు. అప్పుడే మేము సంయ మనంగా ఉంటాము .. అని తెలపడంతో జిల్లా పోలీసు అధికారులు ఏదో ఒక దారి దొరు కుతుందని సమ్మక్క సారలమ్మ తల్లుల దయ వల్ల రెండు, మూడు రోజుల్లో ఏదో ఒక జవాబు వస్తుందని అన్నారు.



# వాడ వాడన కుక్కలు.. కోతుల స్వైరవిహారం..!

**- బెంబేలెత్తుతున్న ప్రజలు**


**- పట్టించుకోని అధికారులు**

*జనగామ టౌన్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని వాడ వాడన కుక్కలు, కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. జనగామ పట్టణంలోని వీధులలో కుక్కలు, కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో కాలనీవాసులు బెంబేలెత్తి పోతున్నారు. జిల్లాకేంద్రంలోని ప్రజలు కోతుల బెడ దతో ఒంటరిగా బయటకు వెళ్లాలంటే మహిళలు, పిల్లలు భయాందోళనలు చెందుతున్నారు. ఇండ్లలోని ప్రజలు ఏకొద్దిగా ఏమరు పాటుగా ఉన్నా నేరుగా ఇంట్లోకి ప్రవేశించి నిత్యావసర సరుకులు, వండిన వంటపదార్థాలు పట్టుకొని పోవడం పరిపాటిగా జరుగుతుందని, వాటిని అడ్డుకునే ప్రయత్నం ఏంచేసినా మూకుమ్మడిగా దాడులకు దిగుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రోడ్లపై నడుచుకుంటు వెళ్లేవారి వద్ద ఏవైనా సరుకులు కానీ, తినుబండారాలు ఉంటే వారిపై



దాడిచేయడం జరుగుతుందని ప్రజలు వెల్లడిస్తున్నారు. కోతులు వస్తున్నాయంటేనే ఇండ్లలోని మహిళలు, పిల్లలు తలుపులు గడియపెట్టు కుని బిక్కు బిక్కు మనుకుంటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని వాపోతున్నారు. కోతుల బెడద ఓవైపు ఉండగా కుక్కల బెడదతో ప్రజలు హడలెత్తి పోతున్నారు. జనగామ పట్టణంలోని 26, 27వార్డులలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగు తుండడంతో పాటు రోడ్లపై వెళ్లే వారి వెంబడి పడడంతోపాటు వాహనదారులను సైతం ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. తెల్లవారిందంటే చాలు రోడ్డుపై వెళ్లాలంటే చిన్నా పెద్దా కూడా కుక్కల దాటికి భయాందోళనలు చెందుతున్నారు. కుక్కలను పెంచుకునే వారు వాటికి ఏదో ఒక వ్యాధి సోకడంతో వీధులలో విడిచిపెట్టడం పరిపాటిగా తయారైందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇంట్లో పెంచుకునే కుక్కలు సైతం వీధులలో ఎక్కడపడితే అక్కడ తిరుగుతూ రోడ్డునపోయే వారివెంబడి పడుతుండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కాగా, జనగామ జిల్లాకేంద్రంలో ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా కోతులు, కుక్కలు తిరుగుతున్నా కూడా అధికారులకు పట్టింపు లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈవిషయమై మున్సిపల్ సిబ్బందికి విన్నవించినాకూడా ఎటువంటి చర్యలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని పట్టణంలో పెరిగిపోతున్న కుక్కలు, కోతుల బెడద నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రతి ఒక్కరు కరాటేపై ప్రావీణ్యతను పెంచుకోవాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

సమాజంలో ప్రతి ఒక్క యువతీ యువకులు కరాటపై మక్కువను పెంచుకొని నేర్చుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుందని సినిమా హీరో సుమన్ అన్నారు. చోటోఖాన్ జపాన్ కరాటే వారి ఆధ్వర్యంలో పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో నేషనల్ ఇన్నోవేషన్ కారంటే చాంపియన్ షిప్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే వలన శారీరక దృడత్మమే కాకుండా సమాజంలో జరుగుతున్న చెడు మార్గాలను వ్యతిరేకించడానికి ఉపయోగ పడుతుందని, వ్యక్తిగతంగా కూడా కరాటే ఎంతో ఆత్మరక్షణకు తోడ్పాటు ఇస్తుందని అన్నారు. విద్యార్థి దశ నుండే కరాటేను నేర్చుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, యువకులు, కరాటేను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి ఒక్కరు కరాటేను ఆదరించాలని వయసుతో నిమిత్తం లేకుండా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రచ్చ శ్రీనుబాబు, పాలాయి రవి, రమేష్, భవానిచంద్‌లతో పాటు పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, స్థానిక డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారి సింగిరి కొండ మాధవశంకర్ పాల్గొన్నారు.

**బహుమతులు పంపిణి చేసిన ఎమ్మెల్యే దొంతి....**

కరాటే పోటీలలో ప్రతిభ చూపిన చిన్నారులకు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే శారీరక దారుడ్యంతో పాటు ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక్కరు కరాటేను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నర్సంపేటలో కరాటే పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆయనతో పాటు నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమం ఆన్‌లైన్ ఫారమ్‌ల డబ్బులకు నోచుకోని ఆపరేటర్‌లు

**రెండు నెలలు కావస్తున్న డబ్బులు చెల్లించరా?**

**ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామాల ఆన్‌లైన్ ఆపరేటర్‌లు**

**పట్టించుకోని మండల స్థాయి సంబంధిత అధికారులు**

*వెంకటాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :*



ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన ఆపరేటర్‌లకు డబ్బులు చెల్లించక పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తమకు ఆన్‌లైన్ ఫాం డబ్బులు చెల్లించండని ఆపరేటర్ లు కోరినప్పటికీ ఇంత వరకు చెల్లించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను, ఎంపీఓను, ఎంపీడీఓను, తహసీల్దార్‌ను అడిగిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వెంకటాపూర్ మండలంలో 23 గ్రామపంచాయతీ ల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను తెలుసు కునేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఒక్క వెంకటాపూర్ గ్రామంలోనే సుమారు 2500 దరఖాస్తులు వచ్చాయి. మండలంలోని 23 గ్రామ పంచాయతీ ల్లో సుమారు 20 వేలకు పైగానే ప్రజా సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందుకోసం ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఆన్‌లైన్ ప్రక్రియ చేసేందుకు అప్పగించారు. ఇందుకోసం ఒక్కో దరఖాస్తును ఆన్‌లైన్ చేసేందుకు రూ. 15 లు చెల్లిస్తామన్నారు. ఒక్క వెంకటాపూర్ గ్రామంలోనే ఆపరేటర్‌లకు రూ. 25 వేల వరకు చెల్లించాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫాంల ఆన్‌లైన్ డబ్బులు చెల్లించాలని ఆపరేటర్‌లు కోరు తున్నారు.

# పేదలను ఆదుకోవడం తుడుందెబ్బ లక్ష్యంగా సేవలు

**-గంగారంలో మృతుని కుటుంబానికి చేయూత**

*మేడారం, ప్రభాతవార్త :*



పేదలను ఆదుకోవడం తుడుందెబ్బ మండల కమిటీ లక్ష్యమని మండల అధ్యక్షుడు మోకాళ్ళ సురేష్ అన్నారు. మండలంలోని గంగారంలో ఇటీవల జార సమ్మయ్య మృతి చెందాడు. అతని కుటుంబాన్ని పరామర్శించారు. మండల కమిటీ అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ మాట్లాడుతూ .. ఈ కుటుంబానికి 75 కిలోల బియ్యం ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండలంలోని ఏ గ్రామంలో పేదల ఇండ్లలో సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరిస్తామని అన్నారు. తుడుందెబ్బ మండల కమిటీ పేదల కోసమే పనిచేస్తుందని అన్నారు. ఏ సమస్య ఉన్నా పేద కుటుంబాల ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యాలం విక్రం, ములుగు జిల్లా కార్యదర్శి గౌరబోయిన మోహన్‌రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్‌రావు, డివిజన్ ఉపాధ్యక్షుడు కోరం రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గొప్ప స్వామి, సహాయ కార్యదర్శి ఇర్ప నర్సింగరావు, గ్రామ పెద్దలు ఊకే రామయ్య, మండల ఉపాధ్యక్షుడు వజ్జ నవీన్, ఉన్నారు.

# సినీ హీరో సుమన్‌ను సన్మానించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

నాలుగు దశాబ్ధాల సినీ దిగ్గజం దాదాపు 700 సినిమాలు 10 భాషల్లో నటించిన సినీ నటుడు కేసరి సుమన్‌ను హన్మకొండలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, సామాజిక వేత్త ఇ.వి.శ్రీనివాస రావు, న్యాయవాది యర్రంశెట్టి రాఘవరావు, శ్యామల గణేష్‌లు పూల మొక్కతో ఆహ్వానించి తిరుమల శాలువాతో సత్కరించి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని బహూ కరించారు. మహేందర్‌గౌడ్, ధనుంజయ గౌడ్, గుండం శ్రీనివాస్, ప్రమోద్, ప్రనీత్, రవీందర్‌గౌడ్ తది తరులు ఉన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

## రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):** నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలో గల హనుమాన్ నగర్ శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అందులో భాగంగానే తన నిధుల నుండి రూ. 20లక్షల ప్రహరీ గోడల నిర్మాణానికి మంజూరు చేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హనుమాన్ నగర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన 18 అడుగుల అభయాంజనేస్వామి భారీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజ రయ్యారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లా డుతూ శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహదాతగా ఉండడం తన అదృష్టమని ఈ సందర్భంగా భక్తుల కు శుభాకాంక్షలు తెలి పారు. గాలిగోపురం నిర్మాణానికి సైతనం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. 18 అడుగుల భారీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్, ఆర్డీవో రవి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చాడ కిషన్‌రెడ్డి, దేవాలయ శాశ్వత అధ్యక్షులు వెనేపల్లి లక్ష్మణరావు, అధ్యక్షులు బైరగోని రాజయ్య, ఉపాధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, ఐటికాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, గార్లపాటి వెంకటయ్య, నన్నూరి రామ్ రెడ్డి, కోశాధికారి చింత హరిప్రసాద్, కార్యదర్శులు గుండెబోయిన వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్ సురిగిల్ల యాదగిరి, ఊటకూరి శ్రీనివాస్, కస్పరాజు వెంకన్న, గుండెబోయిన శేఖర్, గుండెబోయిన మల్లయ్య, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయండి

## : గుత్తా అమిత్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించడాన్ని నిరసిస్తూ ఈనెల 13వ తేదిన నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుత్తా అమిత్‌రెడ్డి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా కేంద్రానికి ప్రాజెక్టులను అప్పజెప్పాలని ధ్వజమెత్తారు. కృష్ణా నది ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వరప్రదాయినని, 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఆయువుపట్టు అని గుర్తు చేశారు. అలాంటి కృష్ణా జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పచెప్పడానికి వ్యతిరేకిస్తూ గులాబి దళపతి కెసిఆర్ నల్లగొండ సభతోనే మళ్లీ పోరాటం ప్రారంభించబోతున్నారని అమిత్ తెలిపారు. కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టులు పోతే తాగు నీటిని కూడా కటకట ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మన ఆధీనంలో ఉంది కాబట్టి ఎప్పుడంటే అప్పుడు నీటిని విడుదల చేసుకున్నామని ఒక నుంచి ఈ వెసులుబాటు ఉండదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కడినుంచైనా పోటీ చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని ప్రజల్లో ఉండటమే తనకిష్టమని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల గోల

- పాత, కొత్త నేతల మధ్య కోల్డ్‌వార్
- పార్టీ ఫిరాయింపుదారులే మళ్లీ చేరుతున్న వైనం
- బిఆర్ఎస్‌పార్టీ దారిలోనే కాంగ్రెస్

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నూతన చేరికలు నేతల మధ్య గోలగా మారి కొత్త, పాతనేతల మధ్య గ్రామాలలో, నియోజకవర్గంలో కోల్డ్‌వార్‌నడుస్తుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీలో పెత్తనం చేసిన నేతలే కాంగ్రెస్ పార్టీలో చేరుతూ మళ్లీ తమ రాజకీయాలకు అడ్డులేకుండా చేసుకుంటున్నారని పార్టీ అధికారంలో లేని సమయంలో కష్టపడిన నాయకులు, కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఏ నేతలతో అయితే ఘర్షణ పడి కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందా అని నేతలు వాపోతున్నారు. గత కొన్ని నెలలుగా హుజూర్‌నగర్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జోరుగా మారడంతో ఇన్నాళ్ల పార్టీలో ఉండి గ్రామాలలో, పట్టణాలలో పనిచేసిన నేతలు పార్టీకోసంపోటీలో నిలిచి ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నట్లు ఆ పార్టీ నేతలు బాహటంగానే చర్చిస్తున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. ముఖ్యంగా హుజూర్‌నగర్ మున్సిపాల్టీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి చెందిన వార్డులలో కొంతమంది బిఆర్ఎస్ పార్టీనుంచి గెలిచి4సంవత్సరాలు వార్డుల్లో అధికార కార్య క్రమాలలో, నిధులలో ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఆ పార్టీ ఓటమితో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి వార్డుల్లో అంతా తామే అన్న చందంగా ఉండటంతో ఏంచేయాలో తెలియక సదరు నేతలు తలలు పట్టుకున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గుర్తుపై గెలిచి బిఆర్ఎస్‌లో చేరి చక్రం తిప్పిన నేతలు మళ్లీ కాంగ్రెస్‌లో చేరి రాజకీయాలు చేయడానికి ప్రయత్నించడను ఆ ప్రాంత నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి గ్రామాలలో పార్టీ వైభవం కోసం అభివృద్ధి కోసం పని చేస్తూ పోలీస్ కేసులతో వేధించబడిన నాయకుల పరిస్థితి బిఆర్ఎస్ నాయకులు కాం గ్రెస్‌లో చేరిక పట్ల గుర్రుగా ఉన్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి. పార్టీ నాయకత్వం ఎమ్మెల్సీ, ఎంపి ఎన్నికలలో భాగంగా రాజకీయ వ్యూహాంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేయడం మంచిదే అయినా పార్టీలో చేరికల సమయంలో స్థానిక నాయకుల అభిప్రాయాలను గౌరవించి ముందుకు వెళితేనే పార్టీ భవిష్యత్ ఉంటుందే తప్ప ఆయారాం ...గయారాం ..నేతలతో ప్రయోజనం ఏముంటుందని కాం గ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరేందు కు తాయిలాలు పొంది పార్టీ మారిన నేతల విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని అలాంటి నేతలు కేవలం అధికారంకోసం వస్తున్నా రే తప్ప ప్రజా సంక్షేమం పార్టీ అభివృద్ధి కోసం కాదని సీనియర్ కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీకోసం పనిచేసి ఆర్థికంగా నష్టపోయి పార్టీ ఇచ్చే నామినేటెడ్ పదవులకోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. అలాంటి నేతలకు, కార్యకర్తలకు పార్టీపరంగా గుర్తింపు, పదవులు ఇవ్వాల ని వారు కోరుతున్నారు.

నల్లగొండ వార్త



# ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వానం



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మో త్సవాల ఆహ్వాన పత్రికలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ , ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు ఇతర అధికారులు ఆదివారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు అందించారు.ఆదివారం ఆయన నివాసంలో వేదాశీర్వచనాలను అందించి స్వామి వారి శేష వస్త్రాలు, ఆహ్వానపత్రికలను అందించారు.ఉత్స వాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వైభవంగా జరిపించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే అన్నారు.

# యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వీరబోయిన శ్రీశైలంయాదవ్



**తుంగతుర్తి, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వీరబోయిన శ్రీశైలం యాదవ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాపై నమ్మకంతో, నా కష్టాని ్ని నా సేవలను గుర్తించి నాకు పదవి కట్టబెట్టినందుకు ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలి పారు. యువజన కాంగ్రెస్ తుంగ తుర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమించిన తెలం గాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు శివసేనరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పోలమోని రామకృష్ణ యాదవ్, సూరా ్యపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరు శైలేందర్, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్ తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు యాదవ్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి , పీసీసీ ఉపాధ్యాక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ సూర్యాపేట జిల్లా అధ్య క్షులు చెవిటి వెంకన్నయాదవ్, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్స న ్న, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు దొంగరి గోవర్ధన్, మండలంలోని నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బడ్జెట్‌లో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్‌లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ తెలంగాణలో ప్రజా సంక్షేమానికి అధిక నిధులుకేటాయించి ఆదుకునేలా ఉందని టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ అజీజ్‌పాషా అన్నారు. ఆదివారం ముఖ్య నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లోఎన్ని కల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు నిధులు కేటాయించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు పంటబీమా పథకం, మండలానికి మోడల్ పాఠశాలల ఏర్పాటు ఎంతో గొప్ప నిర్ణయాలనా ్నరు. ప్రజలందరు బడ్జెట్‌ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, కోల మట్టయ్య, బంటు సైదులు, బెల్లంకొండ వెంకట నారాయణ, గొట్టెముక్కల రాములు, ఉప్పల వెంకటేశ్వర్లు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా సాగిన ఎక్స్ ప్లోరికా వార్షికోత్సవ వేడుకలు





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు పద్మనగర్‌లోని పారిమిత హెరిటేజ్ పాఠశాలలో క్రియేటివిటీ డా స్పైస్ ఆఫ్ ది లైఫ్ అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్‌రావు జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు మాట్లాడుతూ.. ఈ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల, విద్యార్థులు సాధిస్తున్న నిరంతర అభివృద్ధికి తార్కాణం అని, ఎక్స్ ప్లోరికా పాఠశాల విద్యార్థులను నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వియుఎం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ఠ బసు, సమన్వయకర్త బల్వీర్ కౌర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## శ్రీ మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సోమవారం మాఘ శుద్ధ తదియను పురస్కరించుకుని శ్రీ మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, మన పద్మశాలి సనాతన ఋషి సంప్రదాయలను సంస్కృతిని శోభయాత్రలు, కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ మార్కండేయస్వామి మాలదారణ దీక్షలపరులకు, పద్మశాలి కులబంధువులకు అఖిల భారత శ్రీ మార్కండేయ స్వామి మాలధారణ దీక్షల సేవా సమితి మార్గ దర్శకులు, మాల దారణ దిక్షల గురుస్వామి పద్మకుల రత్న చిలుకనర్సప్ప పద్మశాలి తెలియజేశారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ప్రారంభం





కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్, అల్ఫోర్స్ విద్యసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, కరాటే చీఫ్ ఇన్‌స్పెక్టర్ వసంత్‌కుమార్, ఇతర ప్రతినిధులతో కలిసి కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడామీ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన రాష్ట్ర స్థాయి ఛాంపినయన్షిప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు సాంప్రదాయబద్ధంగా జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతూ.. కరాటే క్రీడకు చాలా విశిష్టత ఉందని, క్రమశిక్షణకు నిర్వచనం అని తెలుపుతూ క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసమే కలగడమే, రోగాల బారినుండి విముక్తి కలిగిస్తుందని చెప్పారు. ఎన్నో సంవత్సరాలు ఈ క్రీడను చాలా మంది సాధన చేస్తున్నారని, శారీరక సమస్యల నుండి దూరంగా ఉన్నారని చెప్పారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని కలిగించడమే కాకుండా అందులో పాల్గొని ఘన విజయాల వైపు పయనించే విధంగా చేయూతనివ్వాలని సూచించారు. క్రీడ అనేది విద్యతో సమానమని, చాలా ప్రభావం చూపుతుందని చెప్పారు. కరాటేలో చాలా పద్ధతులు ఉంటాయని, వాటన్నింటిలో పట్టు సాధించినట్లయితే విజయం మనకు లభిస్తుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యసంస్థల్లో విద్యనభిస్తూన్న విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడల్లోను పై చేయి సాధించడం చాలా గొప్ప విషయామని కొనియాడారు. సుమారు 500 మందికి పైగా క్రీడాకారులు విచ్చేసారని వారు తెలిపారు. వివిధ విభాగాలకు పోటీలను నిర్వహించి బంగారు, రజతం, క్యాంసం పతకాలతో విజేతలను సత్కరించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లగొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- తెలంగాణ ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ నిలబడుతుంది**

**- కరీంనగర్ నియోజకవర్గం సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే గంగుల**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం కరీంనగర్ ఎమ్మెల్యే నివాసంలో ఈనెల 13న నిర్వహించిన తలపెట్టిన ఛలో నల్గొండ భారీ బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి కరీంనగర్ నియోజకవర్గం నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కృష్ణా నదిపై తెలంగాణ ప్రాజెక్టులు, నీటి హక్కులను హరించేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర సంస్థ కేఆర్‌ఎంబికి అధికారులు అప్పగించడం ద్వారా జరగబోయే దుష్పరిణామాలను ఖండిస్తూ తెలంగాణ సమాజానికి వివరించేందుకు నల్లగొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణను అధినేత వారికి వివరించారు. కరీంనగర్ నియోజకవర్గం నుండి 2వేల మందిని తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మేయర్ వై.సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, సాబీర్ పాషా, కార్పొరేటర్లు మాధవి జయశ్రీ, బండారి వేణు, అయిలందర్ యాదవ్, గందె మహేష్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమంకు అధిక నిధులు కేటాయించినందుకు హర్షం

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించినందుకు ఇందిరా చౌక్ వద్ద నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరుకుంటుందని, వద్య, వైద్యంతో పాటు గ్రామీణ పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారని అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్ కేటాయింపులను బట్టి తెలుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, ఎండి.చాంద్, అబ్దుల్ రెహమాన్, లయక్, ఖమ్రొద్దిన్, దన్నసింగ్, షబానా మహమ్మద్, జీడీ రమేష్, సిరాజొద్దిన్, బషీర్, బొబ్బిలి విక్టర్, ఫజల్, ఫిరోజ్, ముక్క భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పొందిన స్టాప్‌నర్స్‌కు సన్మానం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** స్టాప్‌నర్స్‌గా ప్రభుత్వ ఉద్యోగం పొందిన గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఎడబోయిన గౌతమిని ఆదివారం గ్రామస్థులు సన్మానించారు. ఉద్యోగం పొందిన గౌతమికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ గొర్రె బాలమణి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆకునూరి రాజేందర్, నిమ్మల రమేష్‌గౌడ్, నర్సింహులు, కిషోర్, బండి రాజు, సుదర్శన్, ఎల్లయ్యలు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ఈ నెల 11వ తేదీన నల్గొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ స్కూల్‌లో చదువుచున్న విద్యార్థుల్లో బంగారు పతకాన్ని కరుణాకర్, వెండి పతకాన్ని అశ్విక్ సాధించగా విక్రమ్, నితేష్‌లు కాంస్యం పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ బండారిపల్లి రమేష్ తెలిపారు. ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో పతకాలను సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర జేకేఏ షోటోకాన్ కరాటే చీఫ్ రాపోలు సుదర్శన్ అభినందించి పతకాలను, సర్టిఫికేట్‌లను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాపంపిణీ వ్యవస్థపై పకడ్బందీ మార్గదర్శకాలు

**- వందశాతం ఈకెవైసి పూర్తికి అవగాహన**

**- ప్రతి లబ్ధిదారుడు కార్డు రద్దుకాకుండా జాగ్రత్తలు**

**- చౌకదుకాణాల్లో రేషన్ డీలర్లదే బాధ్యత**

**- వృద్ధులు, వికలాంగుల ఇండ్లకు వెళ్లి గుర్తించాలి**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ పకడ్భందీపై మార్గదర్శకాలు రూపొందిస్తు అధికార యంత్రాగం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. ప్రతినెల చౌకదుకాణాల ద్వారా జరుగుతున్న ప్రజాపంపిణీ సక్రమంగా వినియోగదారులకు సరఫరా జరిగేవిధంగి పక్కా ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. రేషన్ పక్కదారి పట్టకుండా ఆదిశగా లబ్ధిదారుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రేషన్ డీలర్లతో తాహశీల్దార్ కార్యాలయాల్లో ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించడం జరిగింది. కేవలం 75శాతం మేరకు ఈకెవైసి ప్రక్రియ పూర్తయి మిగిలిన 25 శాతం మిగిలిపోవడంతో దానిని పూర్తిచేయడానికి అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి చౌకదుకాణాల్లో రేషన్‌డీలర్లు బాధ్యత తీసుకొని ప్రతిలబ్ధిదారుడి కార్డు రద్దు కాకుండా వారికి అవగాహన కల్పించాల్సి వుంది. ఈకెవైసి నిమిత్తం ప్రజాపంపిణీ దుకాణాలకు రాలేని వృద్ధులు, వికలాంగులను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి పూర్తిచేయాల్సిన బాధ్యతలను డీలర్లకు అప్పగించారు. దీనిలో భాగంగా ప్రజలు నేరుగా దుకాణాల్లోకి వెళ్లి ఈకెవైసి ముద్ర వేయ డానికి రోజువారిగా దుకాణాలు తెరిచివుంచాలని కంటితుడుపు చర్యగా ఉదయం సాయంత్రపు వేళల్లో మాత్రమే పనిచేయడం సరైనదికాదని గుర్తించి అధికారులు రోజంతా గడువు విధించారు. ఒకవేళ గ్రామాల్లో వ్యవసాయ పనులు నిమగ్నమై ఉపాధిపనులకు వెళ్లే కూలీలను సైతం దృష్టిలో పెట్టుకొని ఈకెవైసి ప్రక్రియ గడువు ముగిసిందనే సాకులు చూపకుండా చాటింపుల ద్వారా వినియో గదారులను చైతన్య పరచాల్సిన అవసరం వుంది. ఇదిలావుండగా జిల్లాలో ఎక్కడైన డీలర్లు ఇన్‌చార్జ్ దుకాణాలు నడుపుతున్న వారి వివరాలను సైతం తెలుసుకొనే ప్రక్రియలో అధికార యంత్రాగం తాహశీల్దార్‌లను అప్రమత్తం చేసింది. ఏళ్ల తరబడి రేషన్ డీలర్లగా ఉంటూ షాపులు నడపకుండా ఉన్నటువంటి వారి వివరాలను కూడా సేకరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రెండు షాపులు నడుపుతూ ప్రజాపంపిణీలో ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ చర్యలకు సైతం సన్నద్ధమవుతున్నారు. అలాంటి షాపులు, డీలర్లు నడపకుండా ఉంటున్నటువంటి వారికి నోటీసులు జారీ అయ్యే అవకాశం వుంది.




## నేడు ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**
సోమవారం పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం నందు శరత్ మ్యాక్సీ విజన్ ఐ ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హులైన క్యాటరాక్టు కలిగిన వారిని అదేరోజు మధ్యాహ్నాం రెండు గంటలకు ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఉచిత ఆపరేషన్లు నిర్వహించి, ఉచితంగా మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పిస్తారని, తిరిగి వారే భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్ద దింపుతారని, ఈ శిబిరానికి వచ్చేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఉచిత ఈహెచ్ఎస్ సౌకర్యాం కలిగిన వారు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకురాగలరని, తెల్ల కార్డు కలిగిన వారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.మంగయ్య, నాళం సత్యనారాయణ, సుబ్బయ చౌదరి, ఎస్.రాజబాబు, టి.శివప్రసాద్, విష్ణు ములకల బద్రీనాథ్, మాదిరెడ్డి రామ్మోహనరావు, యాటకాని సత్యనారాయణ, విష్ణు, ములకల సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



**ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**
స్దానిక వీడీయోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా॥ పరిచూరి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ ఆర్వీ నాగేంద్రకుమార్, డైరెక్టర్ కె నీలిమ, ముఖ్య అతిథి డా॥ పరిచూరి వెంకటేకశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా డా॥ పరిచూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... పిల్లలు విద్యతో పాటు నైతిక విలువలను నేర్చుకునేది పాఠశాలలో నేనని తెలిపారు. తన బాల్యంలో సర్వజ్ఞ స్కూల్ లాంటి స్కూల్ లేదని, సర్వజ్ఞ విద్యార్థుల తల్లిదండ్రుల తమ పిల్లను సర్వజ్ఞలో చేర్పించి మంచి భవిష్యత్



నిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్వజ్ఞ చైర్మన్ రాజవాసిరెడ్డి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.... తమ పాఠశాల లో పరిమితి విద్యార్దులతో ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు మాంటిస్సోరి విధానాలలో ప్లేవే మెథడ్స్ పరిశుభ్రమైన వాతావరణంలో అత్యున్నత స్దాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నీలిమ, పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మధిరలో ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః**
నేడు మధిరలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ప్రతి సోమవారం నూతన కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి సోమవారం నుండి మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజలు దీనిని గమనించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు మండల పరిషత్ సమావేశం

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**
మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి రాఘవరపు రామకృష్ణ తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి జడ్‌పిటిసి, మండల ప్రాదేశిక సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు వారివారి నివేదికలతో హాజరై ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నావళికి సరైన సమాధానాలు వివరించాల్సి ఉంటుంది.

## సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటనపై హర్షం

**- రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 11 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశ్రీ సంతు సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం రఘునాఘపాలెం మండల రైతువేదిక వద్ద పెద్ద ఎత్తున గిరిజన లంబాడీ ప్రజలు తరలివచ్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. బంజారా గిరిజన ప్రజలు అక్కడికి చేరుకొని సియం రేవంత్‌రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ముందుగా సంతు సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ సియం రేవంత్‌రెడ్డి సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. సేవాలాల్ జిల్లా అధ్యక్షురాలు బానోతు తారాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ధారావతు రామ్మూర్తి, మండలంలోని బంజారా లంబాడి గిరిజన నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## శివనామ స్మరణతో ఆలయ నిర్మాణ శంకుస్థాపన

**-ప్రత్యేక హోమాలు**

**-భారీగా హాజరైన భక్తులు**

**ఖమ్మం కార్పోరేషన్, ప్రభాతవార్త:**
శ్రీ రాంనగర్ రోడు నెం9లో శివాలయ నిర్మాణం ఏర్పాటుకు ఆలయ కమిటీ సిద్ధమైంది. శంకుస్థాపన



కార్యక్రమం స్వస్థశ్రీ చరిద్రమానైన శ్రీ శోభకృత్ నామ సంవత్సర మాఘమాసం శుద్ధ విదియ ఆదివారం ఉదయం 8:43 గంటలకు మీన లగ్న పుష్కరాంశమున జరుపుటకు పండితులు ముహుర్తం నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, పండితులు చేస్తున్న హోమాలను తిలకించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి, గిరి ప్రదక్షనలు చేపట్టారు. భక్త మహావయులు ఆలయ నిర్మాణానికి తమవంతు సహయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులను కోరారు. శివాలయ నిర్మాణానికి భారీ గోతిని తీసి పూజలు నిర్వహించారు.

# పెద్దపల్లిలో అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

– సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ డిమాండ్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పరంగా నిర్లక్ష్యానికి




గురవుతున్న అంబేద్కర్ భవనాన్ని తక్షణమే నిర్మించాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపాన నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఏడు సంవత్సరాలు గడిచిన నేటికి పూర్తి కాలేదని అన్నారు. దీని వల్ల అంబేద్కర్ భవన నిర్మాణానికి సంబంధించిన భూమి కబ్జాకు గురవుతుందని, తక్షణమే జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన నిర్మాణాన్ని చేపట్టి దళిత ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఒక ప్రకటనలో కోరారు.

## 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఇటుకబట్టీలో పని చేయడానికి వచ్చిన ఒరిస్సా రాష్ట్రంలోని బోలంగిరి జిల్లాకు చెందిన చెంచులా బాయి ఆదివారం 108 అంబులెన్స్‌లో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. చెంచులా బాయి పురిటి నొప్పులతో బాధ పడుతుండగా, స్థానిక ఆశా కార్యకర్త రమణ డెలివరీ కోసం 108 అంబులెన్స్‌లోకు సమాచారం అందించారు. చందుర్తి



ఆసుపత్రికి తరలిస్తుండగా, అంబులెన్స్‌లోనే మగ బాబుకు జన్మనిచ్చారు. చెంచులా బాయికి ఇప్పటికే నలుగురు కూతుర్లు ఉన్నారు. ఐదవ సంతానంలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. 108 సిబ్బంది విక్రం, బాబు, ఆశా కార్యకర్త రమణను చందుర్తి వైద్యాధికారి, మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

## అంకెల గారడీలాగా ప్రభుత్వ బడ్జెట్

– మాజీ ఎంపిపి పెంటయ్య

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీలాగా ఉందని చందుర్తి మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఏ మాత్రం పొంతన లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఈ బడ్జెట్ నిధులు సరిపోవని అన్నారు. ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. రైతు భరోసా, రైతు రుణ మాఫీ, కల్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలకు ఈ బడ్జెట్ నిధులు సరిపోవని అన్నారు.



# హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో మల్లన్న దేవాలయం వద్ద ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసి హైమాస్ట్ లైట్‌ను కాంగ్రెస్ మండల



అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సేవాలాల్ తండా వాసులకు ప్రభుత్వంచే పూర్తి సహకారం ఉంటుందని, తండా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజన్ నరేష్, సేవాలాల్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లకావత్ పెద్ద మున్నా, ఉపాధ్యక్షులు పిట్ల ప్రశాంత్, మిడిదొడ్డి భాను తదితరులున్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి విశేష పూజలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల ఆర్యవైశ్యులంతా వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమాన్ని ముస్తాబాద్‌లోని చందా విజయ్ కుమార్ ఇంట్లో నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు



సతీసమేతంగా పిల్లలతో హాజరై అమ్మవారి కృపా కటాక్షాలు పొందారు.

## యువ చైతన్య దీపం ఫౌండేషన్‌కు వస్త్రాల వితరణ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల కార్యక్రమానికి వచ్చిన వస్త్రాలను యువ చైతన్య దీపం ఫౌండేషన్ ద్వారా అనాథ వృద్ధులకు, యాచకులకు పంపిణీ కొరకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శేఖర్ సేనాపతికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. అనాథలు, వృద్ధుల కోసం వస్త్రాలను అందజేసిన గౌడ సంఘానికి శేఖర్ సేనాపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మెరుపుల రాజేశం గౌడ్, ఉపాధ్యక్షులు సంపునూరి దేవయ్య గౌడ్, నాయకులు బైరగోని రమేష్ గౌడ్, దశరథం గౌడ్, రాజేశం గౌడ్, లస్మయ్య గౌడ్, గుర్రం రాజయ్య గౌడ్, వంగ శంకర్ గౌడ్, మెరుపుల నర్సయ్య గౌడ్, గుర్రం దేవయ్య గౌడ్, బైరగోని దేవయ్య గౌడ్ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్

– జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్ర శాసన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటి, పరిశ్రమలు, శాఖ సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మణ్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ఎన్నికల హామీలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని, అన్ని వర్గాల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర మంత్రులు సమష్టిగా చేస్తున్న కృషికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని, కాంగ్రెస్ ఎమ్మెల్యే, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో సహా ఎన్నికైన తర్వాత నుంచి ఎన్నికల సమయంలో కన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి తమ నియోజక వర్గ ప్రజల శ్రేయస్సే ముఖ్యంగా నిరంతరం కృషి చేస్తున్న క్రమంలో ఎమ్మెల్యేలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. దశలవారీగా ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని, పని చేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.



## గ్రామీణ బంద్, సమ్మెలో పాల్గొనాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ



భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) సంఘాల ఆధ్వర్యంలో అంతర్గాం మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీని ఆదివారం నిర్వహించారు. అక్కడి నుంచి పెద్దంపేట, రామగుండం, గోదావరిఖని వరకు బైక్‌ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్‌లో, సమ్మెలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, ఎం.కొమురయ్య, కె.లింగమూర్తి, పి.మొండయ్య, ఎండి.యూసుఫ్, ఎడ్ల రవి కుమార్, ఎ.చంద్రయ్య, రాజయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి మల్లేష్, రాజకొమురయ్య, వంతు ఆనంద్, రామస్వామి, రమేష్, ఎ.తిరుపతి, బాలకృష్ణ, దూలం సతీష్, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, శంకర్ తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ ప్రధాన కార్యదర్శిని ఘనంగా సత్కరించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ ఫిషర్మెన్ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకమైన చెన్నమనేని ప్రశాంత్‌ను మండేపల్లి గ్రామ ముదిరాజ్ సంఘ సభ్యులు తంగళ్ళపల్లిలో శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, తదితరులున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తుంది

## -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలోని అన్ని గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలో మత్స్యగిరిగుట్టపై అంతర్గత సీసీ రోడ్లు, వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి ప్రహరీ గోడ నిధులు మంజూరి చేసి, ఆయుష్ భవనం నిర్మిస్థానని అన్నారు. వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది సేవలు అభినందనీయమని అన్నారు. మండలంలోని టెచులసోమారం, వలిగొండ, లోతుకుంట, నర్సయ్యగూడెం, ఆరూర్, వెంకటాపురం, వేములకొండలో మొత్తం 1 కోటి 60 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గానికి సాగునీరు అందించే భునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, భీమలింగం కాల్వల మరమత్తును పూర్తి చేస్తానని, మూసి బ్రిడ్జీలు సంగం -బోల్లేపల్లిలో గ్రామాల మధ్య, జూలూరు-రుద్రవేల్లి గ్రామాల మధ్య నిర్మిస్థామని, వలిగొండ పట్టణ డబుల్ రోడ్డు స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి మూసే బ్రిడ్జి వరకు నిర్మిస్తామని అంతుకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్కతో మాట్లాడడం జరిగిందని అన్నారు. వేములకొండ మండలం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. స్థానిక ఎస్ఐ ఓ.మహేందర్ లాల్ సీపీఆర్ నిర్వహించిన మహిళ ప్రాణాలు కాపాడడం అభినందనీయమని ఆయనను అభినందించారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవచేసే ప్రజల మన్ననలు పొందాలని



సూచించారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెట్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమ బాలనర్సింహ, మాజీ సర్పంచ్‌లు చెగూరి బిక్షపతి, బొళ్ల లలితత శ్రీనివాస్, రాచకొండ బచ్చయ్య, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, పసలల జ్యోతి విజయానంద్, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శిలు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కరకల కిష్టయ్య, నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, గంగాపురం సత్తీష్, గరిసే రవి, బెలిది నాగేశ్వర్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట్ పాపిరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్, కాసుల వెంకన్న, కొండూరు సాయి, కసరబోయిన లింగయ్య, పులిపబ్బుల రాములు, ఎలిమినేటి సురేష్, బత్తిని సైదులు, ఎమ్మె లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనందన ఐ ఇన్స్టిట్యూట్ హబ్సిగూడ వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పేదవారికి ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఎఫ్ఎస్‌సిఏ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. గత 42 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహించిన క్లబ్ వారు భవిష్యత్తులో మరిన్ని సామాజిక, సేవ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచిత మందులు, ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా చేయబడుతుందని తెలియజేశారు. అనంతరం ఎఫ్ఎస్ఏ క్లబ్



వారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమాఛ్ రెడ్డిని శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పరీక్షలు చేయించుకోగా 14 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సిఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు, ఎంపీపీ నూతి రమేష్, జడ్పీటీసీ వాకిటి పద్మ కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఎఫసఎస్‌సిఏ గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ఐటిపాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్వరచనతో మార్త బ్రదర్స్ బీర్లకు అందించిన అభినందన అక్షర మాల

రాజాపేట ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందించిన అభినందన అక్షర మాల మెమొంటోకు అనేక ప్రత్యేకతలు ఉండడంతో పలువురి ప్రశంసలు అభినందనలువ స్తున్నాయి. రాజాపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి మార్త వెంకటేశం, సమాజ సేవకులు మార్త జయశ్రీ జగదీష్ దంపతులు స్వయంగా రచించిన బీర్ల ఐలయ్య అబినందన అక్షరమాల రచనకు మంచి గుర్తింపు వచ్చింది. ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఆలేరు చరిత్రలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది ప్రభుత్వ విప్ అయిన బీర్ల ఐలయ్యను ఇటీవల ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా మార్త బ్రదర్స్ మెమొంటోను అందించారు. బీర్ల ఐలయ్య స్వభావానికి, లక్ష్యానికి, ప్రజల, ప్రాంత అభివృద్ధిలకు అనుగుణంగా ఈ అభినందన రచన వుంది. మార్త బ్రదర్స్ మార్త వెంకటేశం, జగదీశ్వర్‌ల చేతుల మీదుగా మెమొంటోను అందుకున్న బీర్ల ఐలయ్య అట్టి అభినందన అక్షరం మాల రచనను పూర్తిగా చదివి వారిని ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. మార్త బ్రదర్స్ స్వయంగా రచించిన ఇట్టి కవిత మెమొంటో అందుకోవడం ఇదే మొదటిసారి అని బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి మెమొంటోతో సత్కారం జీవితంలో మరిచిపోలేనిదని ఆనందపడ్డారు. ఆలేరు నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులందరూ ఇట్టి మెమొంటో పట్ల మార్త బ్రదర్స్‌ను ప్రత్యేకంగా అభినందించి కొనియాడారు. ఆలేరు నియోజకవర్గ జర్నలిస్టులు, పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పెద్దలు, నాయకులు కూడా మార్త బ్రదర్స్‌ను అభినందించారు.

# మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొందుగులకు ఘన నివాళి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఆదివారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ మదర్ డైరీ చైర్మన్, మాజీ ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. బొందుగుల నరసింహారెడ్డి విగ్రహానికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువులు, జర్నలిస్టులు, ఆప్తులు పూలమాలలు వేసి నారికేలల సమర్పణ చేసి సేవలను కొనియాడారు. అజాతశత్రువుగా కొనసాగిన బొందుగుల నరసింహారెడ్డి ాయుడని, ఆయన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కాంర్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మసిరెడ్డి సురేందర్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి వార్త

# ఎల్‌వోసీ చెక్కు అందజేత

ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :



ఆలేరు పట్టణంలోని 1వ వార్డుకు చెందిన తాడెం యాదగిరి న్యూరో సమస్యతో అనారోగ్యం గురి కావడంతో సర్జరీ అవసరం నిమిత్తం డబ్బులు లేక ఆర్థికంగా చాలా వెనుకబడి ఉండడంతో ఇట్టి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2లక్షల ఎల్‌వోసీ చెక్కును అతని కుమారుడికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఏ.ఎజాజ్, 1వ వార్డు కౌన్సిలర్ చింతల ఫణి, సునీత శ్రీనివాసరెడ్డి, ద్వారపు శంకర్, దొనకొండ కృష్ణ, మల్యాల మహేష్, ఎం.డీ.బాబా, దొనకొండ శివసాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ పనుల్లో ఈఎన్సీ గణపతిరెడ్డి అవినీతికి పాల్పడ్డారు

## -ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య ఆరోపణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి ఆలయ నిర్మాణ పనులపై జ్యూడిషియల్ విచారణకు ప్రభుత్వాన్ని కోరుతామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. యాదాద్రి ఆలయ నిర్మాణ పనుల్లో ఈఎన్సీ గణపతి రెడ్డి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత, కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు.

# నూతన ఎస్సైని సన్మానించిన మండల ఉపాధ్యక్షుడు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ తక్యుద్దీన్‌ను శనివారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల మాజీ సర్పంచ్ ఏలగల వెంకటేశ్వర్లు, పాల సంఘం చైర్మన్ సాప కిష్టయ్య, ఆటో యూనియన్ అధ్యక్షుడు సాగర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు



*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఈనెల 13న నల్లగొండ జిల్లాకేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకుఅప్పగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలకు, రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ నీళ్లకోసం జంగ్ సైరన్ మోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్నివ్యతిరేకించాలన్నారు. నల్లగొండలో నిర్వహించే బహిరంగసభకు మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు పార్టీలకతీతంగా తరలిరావాలని కోరారు. అనంతరం బహిరంగసభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలోమాజీమండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మాజీ జడ్‌పిటిసి నారాయణరెడ్డి, నాయకులు సుదర్శన్, జగతయ్య, గురవయ్య, శంకర్, సైదులు, వీరారెడ్డి, నాగార్జున, నర్సయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేడు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ఈనెల 12న స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు. నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై జనవరి 23న ఎన్నికల అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస సమావేశంలో 13మంది కౌన్సిలర్లకుగాను 13మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తడంతో చైర్మన్ చందమల్ల జయబాబు పదవి కోల్పోయారు. 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి వార్డు కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్ ఎన్నిక కూడా నిర్వహించాల్సి ఉంది. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్ధసారధి ఈనెల 12న ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని



జిల్లాకలెక్టర్‌కు మున్సిపల్ కమీషనర్‌కు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఎన్నిక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గురుకుల బాలికల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలి

*నూతనకల్,11ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

గురుకుల పాఠశాలల్లో బాలికల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి రవి డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇమాంపేట సాంఘిక సంక్షేమశాఖ గురుకులకళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన దగ్గుబాటి వైష్ణవి అనుమానాస్పద మృతి,యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇద్దరు విద్యార్థినిల ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, ఉన్నత పాఠశాల, కళాశాలలో బాలికల సమస్యలపై కౌన్సిలింగ్ కమిటీలను ఏర్పాటు చేసి సైకియాట్రిస్ట్‌లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నాగారం సర్కిల్ సిఐగా రఘువీరారెడ్డి

*నాగారం,ఫిబ్రవరి11, ప్రభాతవార్త:*

నాగారం సర్కిల్ నూతన సిఔఐగా ఈ.రఘువీరారెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మల్టీ జోన్ 2 సిఐడి పనిచేసి బదిలీపై నాగారం వచ్చారు. ఇక్కడ పనిచేసిన శివశంకర్ హైదరాబాద్ మల్టీ జోన్ టు హెడ్ క్వార్టర్‌కి బదిలీ చేసారు.



# యమున మినరల్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీపీ

## దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన వస్కుల బక్కలయ్య ఏర్పాటు చేసిన యమున మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలన్న మంచి ఉద్దేశ్యంతో యమున వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన వస్కుల బక్కలయ్య వారి కుటుంబ సభ్యులను అభినందించారు. కొండమల్లేపల్లి మండల ప్రజలు స్వచ్ఛమైన యమున మినరల్ వాటర్‌ను రోజు త్రాగడానికి, వివాహాది శుభకార్యాలకు సరసమైన ధరలకే ప్రజలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంపీటీసీ రమావత్ జగన్‌నాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, నీల లక్ష్మయ్య, ఆకుతోట లక్ష్మినారాయణ, పోగాకు నరేందర్, బొడిగె రమేష్‌గౌడ్, లాలునాయక్, బాల్సింగ్‌నాయక్, ఏరుకొండ రాము, కొడిదల వెంకటయ్య, తోటపల్లి శ్రీనివాస్, వరికుప్పల శ్రీనివాస్, అందుగుల లింగయ్య, తోటపల్లి వెంకటయ్య, బూడిద రమేష్, ఖదీర్, సేవా నాయక్, చేపూరి కార్తీక్, నవకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ రాచకొండశ్రీనివాసరావు, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వనితా క్లబ్ జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత, మాజీ అధ్యక్షులు ఊట్కూరి నటరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య, సత్యనారాయణ, తడకమళ్ల పరమేశం తదితరులు పాల్గొన్నారు.

# సోమప్ప జాతరకు నిధులు మంజూరు చేయాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం బూర్గు లతండా ప్రాంతంలో మూసీనది తీరాన కాకతీయ రాజులు నిర్మించిన సుప్రసిద్ధ సోమప్ప సోమేశ్వరాల యానికి సుమారు 1000 ల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని క్రాంతినికేతన్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ ఆలయం సమీపంలో గతంలో నెలల తరబడి జరిగిన సోమప్ప శివరాత్రి ఉత్సవాల జాతరలు నేడు అక్రమార్కుల చెరలో పడి గత చరిత్రను కాలరాసాయని, సుమారు అప్పట్లో దాతలు ఇచ్చిన గుడిమాన్యం లేకుండా పోయిందని, స్థానిక దాతల సహకారంతోనే ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, మేళ్లచెరువు శివాలయానికి దీటుగా మండలంలోని సోమప్ప సోమేశ్వరాలయాన్ని తీర్చిదిద్దాలని, గతంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ఆలయాన్ని ఈ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి నిధులు మంజూరు చేయించి ఈ ప్రాంత భక్తుల కోరికలు నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు ప్రభుత్వ నిధులు రూ.50 లక్షలు మంజూరు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం జరిగిన మహాశివరాత్రి తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా 5రోజులపాటు భారీస్థాయిలో జరుగు కళ్యాణ మహోత్సవములు, తిరునాళ్ల జాతర,ఉమ్మడిరాష్ట్ర స్థాయిలో ఎద్దులపందేలు, ఆటలపోటీలు, వివిధ కార్య క్రమాల ఏర్పాట్లకు, లక్షలాది భక్తుల సౌకర్యాల కోసం, ఆలయంలో అభివృద్ధి కార్య క్రమాల కోసం భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ.50లక్షల నిధులు మంజూరు చేయించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, తిరునాళ్ల జాతర కమిటిల సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించడం పట్ల హర్షం

## - సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్, పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

సంత్ సేవాలాల్ జయంతిని (ఫిబ్రవరి 15)ను ప్రభుత్వం అధికారిక సెలవుదినంగా ప్రకటించడం పట్ల పలువురు గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మం త్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అలాగే కోదాడ శాసనస భ్యురాలు ఉత్తమ్‌పదా



చి త్రపట ాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నియె ాజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ సైదులునాయక్ మాటా ్లడుతూ గిరిజనుల జాతి కొలిచే సేవాలాల్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం హర్షించదగిన విషయమని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంక్ గానే చూశాయని, పార్టీలకతీతంగా చేసేటటువంటి శ్రీ సంత్‌సేవాలాల్ జ యంతి నాటి బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంగా ఏకపక్షంగా నిర్వహించి అనేకమంది గిరిజన నాయకులను కార్యక్రమాలలో పాల్గొనకుండా అవమానించిన సందర్భాలు చాలానే ఉన్నాయన్నారు. ఈ విషయంలో ఏ ఒక్కరు తిరిగి గత పాలకులను అడిగిన పాపాన పోలేదని అన్నారు. రాబోయే ఈ వారం వ్యవధిలో అధికారికంగా జ రిగే శ్రీసంత్‌సేవాలాల్ జయంతి ఉత్సవాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరియు కులపెద్దల సలహాలు, సూచనలు సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గ గి రిజన జాతి ఒకే వేదిక మీద పార్టీలకతీతంగా జయంతి ఉత్సవాలను నిర్వ హిస్తామని తెలిపారు. గిరిజన ులంద రినీ దృష్టిలో పెట్టుకొని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటన చేసేంత వరకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి దంపతులకు యావత్ తెలం గాణగిరిజన ప్రజలందరు రుణ పడి ఉంటారని తెలిపారు. ఈ కార ్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, లకావత్ సైదులు, బానోతు భాస్కర్, బానోతు వెంకటేశ్వర్లు, పద్మబాయి, బానోతు రాముడు, బానోతు శివనాయక్, ఎంపిటిసి రవినాయక్, సర్పంచ్ కృష్ణానాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు శ్రీనునాయక్, సౌమ్యనాయక్, డాక్టర్ నాగునాయక్, బానోతు వినయ్‌నాయక్, తేజావత బాలకృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.




# మాదారం వాసికి గ్రూప్4లో రాష్ట్ర స్థాయిలో 75వ ర్యాంకు

*శాలిగౌరారం,ఫిబ్రవరి11, ప్రభాతవార్త:*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ ఫోర్ ఫలితాల్లో శాలిగౌరారం మండలం మాధవరం కలాన్‌కి చెందిన జేరిపోతుల సంతోష్ కుమార్ రాష్ట్రస్థాయిలో 75వ ర్యాంకు, నల్లగొండ జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించి జిల్లాకు వన్నె తెచ్చాడు. బాసర ట్రిబుల్ ఐటిలో బీటెక్, జేఎన్‌టియు హైద్రాబాద్‌లో ఎంటెక్ పూర్తి చేసిన జేరిపోతుల సంతోష్, ఎస్ఐకి రాసి మెరిట్ మార్కులు వచ్చిన రన్నింగ్ మిస్ అయ్యింది. రైల్వేలో అసిస్టెవంట్ లోకో పైలట్‌కి సెలక్ట్ ఐనా కంటి చూపు సమస్యతో వచ్చిన ఉద్యోగాన్ని కోల్పోవడం జరిగింది. ఐన పట్టుదలతో ప్రభుత్వం ఉద్యోగం సంపాదించాలనే సంకల ్పంతో కష్టపడి చదివాడు. ఈ



క్రమంలోనే అతను గ్రూప్ 4 పరీక్ష రాయగ అత్యుత్తమ ప్రతిభతో 203.59 మార్కులు సంపాదించి రాష్ట్ర స్థాయిలో 75వ ర్యాంకు, నల్లగొండ జిల్లాలో 3వ ర్యాంక్ సాధించాడు. మట్టిలో పుట్టిన మాణిక్యం లాగా పేదింటి నుంచి మెరిసిన ఆనిముత్యం అని ఈ సందర్భంగా సంతోష్‌ను పలువురు అభినందించారు.

# ఉన్నత విలువల సేవాగుణం కలిగిన వ్యక్తి యాకోబ్

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



ఉన్నత విలువలతో జీవించి సేవాగుణంతో ప్రజల గుండెలలో నిలిచిన వ్యక్తి దివంగత రేవూరి యాకోబ్ అని మానవ వికాసవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావుఅన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో దివంగత రేవూరి యాకోబ్ సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం మొత్తంనిరాడంబరంగా, ఆదర్శవంతమైన నాస్తికవాదంతో మూఢాచారాలకు, ఛాందన సాంప్రదాయాలను వ్యతిరేకించి ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి యాకోబ్ అన్నారు.మానవ వికాసవేదిక, జన విజ్ఞాన వేదిక, స్పందన సామాజిక అధ్యయన వేదికల ద్వారా సమాజ చైతన్యవంతమైన కార్యక్రమాలు హుజూర్‌నగర్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన ఆదర్శప్రాయుడు యాకోబ్ సార్ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ ఆఫీసర్ సందీప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, నాయకులు పరాబ్‌కుమార్, దురా ్గ ప్రసాద్, కృష్ణమూర్తి, కెవిఎన్.మూర్తి, మాజీ ఎంఈవో దేవదానం, అప్పయ్య, సోమయ ్య, కుటుంబసభ్యులు, వివిధ సంఘా ల ఉద్యోగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విఫ్ బీర్ల

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వరనంయలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోషన నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంజీనాయక్, రాష్ట్ర నాయకులు రవి నాయక్, సముందర్ నాయక్, శ్రీహరి నాయక్, జిల్లా నాయకులు రమేష్ నాయక్, కిషన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



జిల్లాలోని మల్లారెడ్డిగూడెంలో ఈనెల 16నుంచి 19 వరకు నిర్వహించే 33వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొనే బాల బాలికలజట్లను ఆది వారం ఎంపిక చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ఈ ఎంపిక కోసం 150మంది బాలురు, 70 మంది బాలికలు పాల్గొన్నారని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, నామా నర్సింహారావులు తెలిపారు. ఎంపిక సందర్భంగా జిల్లా బాలుర జట్టుకు 20మందిని, బాలికల జట్టుకు 20 మందిని ఎంపిక చేసి 4రోజులపాటు నైపుణ్యం కలిగిన వ్యాయాయ ఉపాధ్యాయులచే శిక్షణ అందించి రాష్ట్ర పోటీలకు వెళ్లే జిల్లా జట్లను ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు.

# వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

:

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాని ్న పురస్కరించుకుని ఆదివారం స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆలయ కమిటీ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా లలిత, విష్ణు, సహస్ర నామాలు, గీతాపారాయణం, గాయత్రి యజ్ఞం తదితర పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా ధనుంజయ్య, రాచమళ్ల నర్సింహా, తేరటిపల్లి బుచ్చిరాములు, పాంపాటి శ్రీధర్ మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

*నాగారం,ఫిబ్రవరి11, ప్రభాతవార్త:*



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన సయ్యద్ మోసిన్ ఇటీవల అకాల మరణం చెందగా మిత్రులు మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు రూ.26వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసే వారిఓల నరేష్, వీరేందర్, బండి ఉపేందర్, శోభన్, ఉపేందర్, సతీష్, సోమన్న, పేరాల సత్యసాగర్, నాగరాజు, సిరాజ్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*



గ్రామ పంచాయితీ కార్మికులు జిఓ నెం.15 సవరణ, మల్టీపర్పస్ విధానం రద్దు, బకాయి వేతనాల చెల్లించాలని డిమాండ్ చేస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్ దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో పాల్గొంటున్నట్లు నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ సిబ్బంది సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెగోని యాదగిరి గౌడ్‌కు సమ్మె నోటీసులు అందజేశారు.ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేసట్టాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు నరుకుడుబిందెల నరసింహా, ఎల్లయ్య, షకీల్, మారయ్య, శంకర్ పాల్గొన్నారు.

# చిన్న పిల్లల కిడ్నాప్ వదంతులను నమ్మవద్దు

-- తప్పుడు వదంతులు సృష్టిస్తే చర్యలు తప్పవు

-- మల్యాల సిఐ దామోదర్ రెడ్డి

మల్యాల, ప్రభాత వార్త:

తప్పుడు వదంతులను ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చర్యలు తప్పవని మల్యాల సిఐ దామోదర్ రెడ్డి హెచ్చరించారు. మల్యాల మండలంలో చిన్న పిల్లల కిడ్నాప్ కలకలం అనేది అవాస్తవమని తెలిపారు. సోషల్ మీడియాలో ఇటీవల వస్తున్న వీడియోలు, ఫోటోలు, వదంతుల పట్ల వాస్తవాలు తెలుసుకోకుండా వాటిని ఇతరులకు పంపవద్దని, వదంతులతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మల్యాల సిఐ అన్నారు. ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు తాము 24/7 సిద్ధంగా ఉన్నట్లు పోలీస్ సర్కిల్ లోని మల్యాల, పెగడపల్లి, కొడిమ్యాల మండలాల పరిధిలో అనుమానస్పద వ్యక్తులు, వాహనాల పట్ల ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వదంతులను నమ్మి ఆందోళనకు గురి కావద్దని, చిన్న పిల్లలను కిడ్నాప్ చేయడానికి మారువేషంలో ముఠాలు వస్తున్నాయన్న వదంతులు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయని, వాటిని నమ్మొద్దని, అవి వాస్తవం కాదన్నారు. శనివారం మల్యాలలో బాలుడి కిడ్నాప్ కలకలం చెలరేగిందని, అది నిజం కాదన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో సిసి ఫుటేజీలు పరిశీలించిన



తర్వాత బాలుడును వారి తల్లిదండ్రులు, పెద్ద మనుషులు సమక్షంలో విచారణ కూడా జరిపామన్నారు. బాలుడు గత 10రోజుల నుండి స్కూల్ కు వెళ్ళకుండా పెద్దమ్మ ఇంటికి వెళ్ళినాడని, శనివారం స్కూల్‌కు వెళ్ళకుండా పెద్దమ్మ ఇంటికి వెళ్ళిన్నాడని శనివారం స్కూల్ కు వెళ్ళే సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తనను కారు లోపటికి తీసుకునే ప్రయత్నం చేశారని అనిపించిందని, తర్వాత ఎవరు కనిపించలేదని, నాకు ఏమి గుర్తుకు లేదని పేర్కొనడంతో కిడ్నాప్ యత్నం వాస్తవం కాదని తేలిపోయిందని సిఐ దామోదర్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా అనుమానస్పదంగా వాహనం గానీ కనిపించిన యెడల వెంటనే డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేయాలని సిఐ సూచించారు. ప్రజల కోసం పోలీసులు నిరంతరం బ్లూకోర్ట్ సిబ్బందితో పాటు పెట్రోలింగ్ వాహనం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

# మల్యాలలో బినామీ రేషన్ డీలర్లకి పోరు....!!!

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాలలోని ఖాళీగా ఉన్న కొన్ని రేషన్ దుకాణాలపై కొన్ని సంవత్సరాలుగా ఎప్పటికప్పుడు అధికార పార్టీకి చెందిన బినామీ వ్యక్తులపై షాప్ లో నిర్వహణ నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయా దుకాణాలపై ఓ నాయకుడు కన్నేసి తనకే డీలర్ల నిర్వహణ అప్పగించాలని ఆ పార్టీ నాయకుడు అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. దీంతో మల్యాలలో ఉన్న ఆయా షాపులకి సకాలంలో సరుకులు అందకపోగా ఇప్పటికి బాధ్యత నిర్వహిస్తున్న ఆయా నిర్వాహకులు వారికి సమాధానం చెప్పలేక బిత్తరపోతున్నారు. మల్యాలలో కొందరికి రేషన్ సరుకులు అంది మరికొందరికి అందకపోవడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారణం ఓ నాయకుడు తన చేతిలోనే బినామీ డీలర్ షిప్ కావాలని అధికారులపై తో పాటుగా ఎమ్మెల్యే వద్ద కూడా ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది. గతంలో కూడా అధికారంలో ఉన్న ప్రభుత్వంలో కొందరి బినామీల పేరుతో నడిపిస్తున్న కూడా అధికారులు వాటిపై చర్యలు తీసుకోలేదు. దీంతో మల్యాల లో మూడు రేషన్ షాప్ లకి సకాలంలో సరుకులు విడుదల కాకపోవడం వల్ల ప్రతినెల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సదరు నాయకుడు వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీలోనే విభేదాలకు దారి తీయడం గమనార్హం. కాగా జాతీయ ప్రజా పంపిణీ విధానంలో రెవెన్యూ అధికారులు కూడా ప్రజలకు అందించే సేవలు విషయంలో సకాలంలో స్పందించకపోవడం, ప్రజా పంపిణీ వ్యవస్థ పై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకుండా అధికారులు స్పందించకపోవడం కూడా అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం గుడి వద్ద బోరు వేసిన పిల్లలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం గూడెం గ్రామంలో కురుమ కులస్థులు ఆరాధ్య దైవమైన బీరన్న దేవాలయాన్ని కురుమ కులస్థులు నూతనంగా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఒగ్గు కళాకారుడు, కీ.శే. వీరముష్టి సంపత్ జ్ఞాపకార్థం తన కుమారుడు నాని, కూతురు స్వీటీ నూతనంగా నిర్మిస్తున్న గుడి ఆవరణ లో బోరు వేపించుటకు ముందుకు వచ్చారు. ఆదివారం గుడి ఆవరణలో బోరు నిర్మాణ పనులకు కురుమ కుల పెద్దలు వీరముష్టి రాజ కొమురయ్య శంఖుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. గుడికి వచ్చే భక్తులకు గడి ఆవరణలో నీటి సమస్య ఉండకూడదనే సంకల్పంతో ప్రచార మాద్యమాలలో కులస్థులు పంచకున్నారు. సందేశానికి సానుకూలంగా స్పందించి బోర్ వేయుటకు ముందుకు వచ్చిన నిర్మాణ దాతలకి గూడెం గ్రామ కురుమ



కులస్థులు కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబానికి బీరయ్య దేవునికి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, వీరముష్టి బీరయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ రూకల్పనే లక్ష్యంతా మనమంతా పని చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని, వాటిని వినియోగించుకంటూ వికసిత్ భారత్ రూకల్పనే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కేంద్ర రసాయన ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ అన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని జ్యోతి నగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ యాత్రలో కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు మనోజ్ సేతీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మేనేజర్ శివ ప్రసాద్, రెవెన్యూ డివిజన్ అధికారి మధు మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, తహాశీల్దార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ పాగాల సోని, సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళలు, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.



## చెరువులో పడి బర్ల కాపరి గల్లంతు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన చల్ల లింగయ్య (50) అనే బర్ల కాపరి చెరువులో పడి గల్లంతయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం బర్లను మేతకు తీసుకెళ్లిన చల్ల లింగయ్య బర్లను చెరువు దాటించే క్రమంలో చెరువు మధ్యలో మునిగి గల్లంతయ్యాడని స్థానికులు తెలిపారు. వెంటనే ముత్తారం ఎస్ః మధుసూదన్ రావు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో గల్లంతయిన వ్యక్తి కోసం గాలించారు. ఎంతకి చల్ల లింగయ్య దొరకపోవడంతో, రాత్రి వరకు గాలింపు చర్యలను కొనసాగించారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అనారోగ్యంతో మృతి చెందిన తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి హైస్కూల్‌లో 1991-92 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహ బంధాన్ని చాటు కున్నారు. తమతోపాటు పదవ తరగతి వరకు చదువుకున్న రాజ శేఖర్ రెడ్డి గత కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. రాజశేఖర్ భార్య కూడా అనారోగ్యం పాలవడంతో కుటుంబ పోషణ కష్టంగా ఉందని తెలుసుకున్న స్నేహితులు 50 కేజీల రైస్ బ్యాగ్, 100 రూపాయల నగదును అందరూ కలిసి కుటుంబ సభ్యులకు అందించారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని రాజశేఖర్ భార్యకు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, చంద్రమౌళి తదితరులున్నారు.

## వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

వేములవాడ, ప్రభాతవార్త.



వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన సంఘటన ఆదివారం వేములవాడలో చోటు చేసుకుంది. వేములవాడ సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లాకు చెందిన వృద్ధురాలు రాజన్న దర్శనానికి కుటుంబ సభ్యులతో వచ్చిందని అన్నారు. వసతి గదుల వద్ద దింపుతా అని మాయ మాటలు చెప్పి గ్లామర్ బైక్‌పై ఎక్కించుకొని చెరువు సమీపంలోకి తీసుకెళ్లి మూడున్నర తులాల బంగారు పుస్తెలు తాడును ఎత్తుకెళ్లాడని తెలిపారు. ఆలయంలోని సిసి కెమరాలు పరిశీలించగా, దొంగ వృద్ధురాలిని ఎక్కించుకొని వెళ్లే వీడియోలు లభ్యమయ్యాయని అన్నారు. నిందితుని వాహనంపై 3 నెంబర్ రాసి ఉందని పేర్కొన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, సిసి ఫుటేజీల ఆధారంగా విచారణ వేగవంతం చేశామని సిఐ అన్నారు.

## పోత్కపల్లి ఎస్ఐ గా అశోక్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎన్. శ్రీధర్ బదిలీపై జూలపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్ళారు. కాగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జి. అశోక్ రెడ్డి బదిలీ అయి పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టనున్నారు.



# ప్రభుత్వం మహిళా కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థిక కార్యక్రమాలు









మొదటి పేజీ తరవాయి

పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వ్యర్థాలతో ఉత్పత్తుల తయారీలో వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకుల కోసం అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను ఇచ్చి వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు రూ.30కోట్లతో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఇటీవలే శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. అలాగే నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని మహిళలందరికీ ప్రత్యేకించి స్వయం సహాయక మహిళలకు వివిధ వస్తువుల తయారీలో నైపుణ్య అభివృద్ధికై తనతో పాటు, ప్రభుత్వపరంగా, అలాగే దాతల సహకారంతో ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వ్యర్థాలతో టీ కప్పులు తయారుచేసి మిషన్‌కు అవసరమైన రూ.15లక్షలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వివిధ వ్యర్థాలతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందని, మరో 10, 15 రోజుల్లో రూ.500లకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ పథకం తీసుకురానున్నమని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ.. మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల కార్యక్రమాలను చురుకుగా, నిర్వహిస్తున్నామని అయితే ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను ఒక్కొక్కరుగా కాకుండా గ్రూపుగా ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, బై బ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయని, గ్రూపుగా మహిళలు కార్యక్రమాలను చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో నిమ్మ, మిల్లెట్స్ లాంటి వాటిపై ఎక్కువ ఉత్పత్తులు చేపడితే వాటికి మంచి మార్కెట్ ఉందని తెలిపారు. డిఆర్డిఓ పిడి కాలిందని మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలను వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డిఓ రవి, మెప్మా పీడీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా బెంగళూరు ఆధారిత హెడ్ హోల్డ్ హై అనే సంస్థ మహిళల జీవనోపాదులను పెంపొందింపజేసేందుకు వ్యర్థాలతో చేతి ఉత్పత్తులను తయారు చేసే శిక్షణను ఇవ్వడమే కాకుండా, బై బ్యాక్ పద్ధతిలో కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చి ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సుమారు 20 రకాల వ్యర్థాలతో తయారుచేసిన చేతి వృత్తులను ప్రదర్శనలో ఉంచారు.

# కెసిఆర్ ముక్కు నేలకు రాసి నల్లగొండకు రావాలి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నల్లగొండకు తీరని అన్యాయం చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 13వ తేదిన నల్లగొండకు ఏ మొహంపెట్టుకొని వస్తున్నాడని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. ముక్కు నేలకు రాసి జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే కెసిఆర్ నల్లగొండకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుర్చీవేసుకొని ఎస్ఎల్‌బిసి ని పూర్తి చేస్తామన్న కెసిఆర్ మాటతప్పారన్నారు. ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగింత ఫైలుపై సంతకం చేసిందే కెసిఆర్, హరీష్‌రావు అన్నారు. దక్షిణ తెలంగాణను ఏడారి చేసింది కెసిఆర్ అని విమర్శించారు. ఈనెల 13న నల్లగొండ పట్టణ చౌరస్తాలో కుర్చీపై పింక్ టవల్ వేసి కెసిఆర్ బొమ్మపెట్టి రైతులతో నిరసన చేస్తామని చెప్పారు. మునిగిపోయే ప్రాజెక్టులు కట్టి లక్షలు కోట్లు దోచుకున్నారని, జగన్‌తో కెసిఆర్ కుమ్మక్కై కృష్ణా జలాలను ఏపికి ధారాదత్తం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజలకు హీమీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ హైద్రాబాద్ చుట్టుప్రక్కల అభివృద్ధికి సూపర్ గేమ్ చేంజర్ కానుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత నీటి కేటాయింపులకు అంగీకరించింది ఎవరు? నల్లగొండను నట్టేట ముంచిన ఘనత గత ప్రభుత్వానిదేనని కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కెసిఆర్ మోసాన్ని గుర్తించారు. కాబట్టే భారీ మెజార్టీతో గత శాసన సభ ఎన్నికల్లో ఓడగొట్టారని పేర్కొన్నారు. కవితకు పదేళ్ళు గుర్తుకురాని జ్యోతిరావు పూలే ఇవ్వాళ గురునతకు వచ్చారా? అంటూ మంత్రి ప్రశ్నించారు. కెసిఆర్ దొంగ దీక్షలతో తెలంగాణ తెచ్చిండని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. 10 ఏళ్ళలో బిఆర్ఎస్ విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో 6వేలకు పైగా పాఠశాలలు మూతపడ్డాయని పేర్కొన్నారు. విద్య, వైద్యం కోసం బడ్జెట్‌లో మొదటి ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ పబ్లికన స్కూల్ ఏర్పాటుకు రూ. 500కోట్లు కేటాయించినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్, శ్రీనివాస్‌గౌడ్, తిప్పర్తి కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు జూకురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ను సందర్శించిన డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్

**నాగార్జునసాగర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** అంతర్జాతీయ పర్యాట కేంద్రం నాగార్జునసాగర్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ కుటుంబ సమేతంగా సందర్శించారు. శనివారం రాత్రి నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి నాగార్జున సాగర్ ప్రోటోకాల్ డిప్యూటి తహశీల్దార్ శరత్‌చంద్ర, పెద్దవూర ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం నాగార్జునసాగర్ డ్యాంను, గ్యాలరీలను సందర్శించిన అనంతరం నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. ఆ తరువాత బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ విశేషాలను నాగార్జునకొండ చారిత్రక వివరాలను ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఈఓ మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో నాగార్జునసాగర్ సందర్శించానని పాత రోజులను గుర్తుకు చేసుకున్నారు. బుద్ధవనం ప్రశాంతతకు నిలయంగా ఆకట్టుకునే విధంగా నిర్మించారని భవిష్యత్తులో చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు.

## చాకెట్లు ఆశచూపి చిన్నారిని బెదిరించిన అగంతకుడు

### - పారిపోయి దాక్కున్న 10ఏళ్ల చిన్నారి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** నేరేడుచర్ల పట్టణంలోని చింతబండ వద్ద శనివారం సాయంత్రం జరిగిన సంఘటన ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయానక వాతావరణం నెలకొంది. చిన్నారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతబండ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతన్న చిన్నారి సాయంత్రం 4గంటల తర్వాత పాఠశాల నుంచి ఇంటికి వెళుతుంది. అదే సమయంలో ఒక అగంతకుడు ద్విచక్ర వాహనంపై వచ్చి చాక్లెట్ ఇస్తానని చెప్పడంతో చిన్నారి తీసుకోకుండా మొండికేసింది. ఎందుకు తీసుకోవు అని బెదిరింపు ధోరణిలో మాట్లాడటంతో చిన్నారికి భయం వేసి రహదారి పక్కనే ఉన్న ఇంట్లోకి పరుగెత్తింది. అక్కడ ఉన్నవారికి విషయం చెప్పడంతో వారు బయటకు వచ్చేసరికి అగంతకుడు అక క్కడ నుంచి ఉడాయించాడు. ద్విచ క్ర వాహనంపై ఉండి టీషర్ట్ ధరించి నిక్కర్ వేసుకొని ఉన్నాడని చిన్నారి తెలిపింది. ఈ విషయం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనప్పటికీ చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ఎస్ఐ పరమేష్ వివరణ....ఈ విషయంపై తమకు ఎలాంటి సమాచారం లేదు. కొన్ని సంఘటనలు సోషల్ మీడియాలో వస్తున ్నందున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. అపరిత వ ్యక్తులు సంచరిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలి.

# శ్రీ అభయాంజనేయ స్వామి అందరి కష్టాలను తీర్చాలి : కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** శ్రీరాముని ఆశీస్సులతో శ్రీ అభయాంజనేయస్వామి అందరి కష్టాలను తీర్చాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గంగవరం కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్రంలోనే కనీ విని ఎరుగని రీతిలో గర్భగుడిలో 18 అడుగుల శ్రీ అభయాంజనేయస్వామి అతిపెద్ద విగ్రహాన్ని నల్లగొండ పట్టణం పాతబస్తీ హనుమాన్ నగర్‌లో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రతిష్టాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి గంగవరం కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయాంజనేయస్వామి దేవాయంలో పోరాటంలో తాను స్వయంగా గతంలో పాల్గొన్నానని తెలిపారు. ఈదినం చాలా శుభదినమని 48 సంవత్సరాల హిందువుల పోరాటాల ఫలితంగా హనుమాన్ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనని పేర్కొన్నారు. ఈ దేవాలయ నిర్మాణానికి అన్ని రకాలుగా సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అద్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, దేవాలయ శాశ్వత అధ్యక్షులు వెనేపల్లి లక్ష్మణ్‌రావు, అధ్యక్షులు బైరగోని రాజయ్య, ఉపాధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్, ఇటికాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, గార్లపాటి వెంకటయ్య, నన్నూరి రామ్ రెడ్డి, కోశాధికారి చింత హరిప్రసాద్, కార్యదర్శులు గుండెబోయిన వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సతీష్ సురిగిల్ల యాదగిరి, ఊటకూరి శ్రీనివాస్, కస్పరాజు వెంకన్న, గుండెబోయిన శేఖర్, గుండెబోయిన మల్లయ్య, బిజెపి నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కంకణాల శ్రీధర్‌రెడ్డి, పోతేపాక సాంబయ్య, పెరిక మునికుమార్, దేవాలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.